RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 26 ఆగస్ట్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:73

# మీ చదువుకు ఏం కావాలో అడగండి..

# ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది

**ఉస్మానియా యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు..**







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 25:** ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ

తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివి

1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది

దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే

ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే

తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే

చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ

రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఉస్మానియా యూనివర్సిటీ

మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే

యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు

ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది

గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది

ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం

అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం

చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం

తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం

దేశానికి యువ నాయకత్వం అవసరం

దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే..

ఇది మన దేశ సంపద

21 ఏళ్ల వయసులో IAS లు దేశానికి సేవలందిస్తున్నప్పుడు%ొ%. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?

తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది

యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.

గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి

ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.

చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు

నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు

మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే

మీ తలరాతలు మార్చేది చదువొక్కటే

చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది

పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం

పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు

యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా

ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం

ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి

ఉస్మానియా యూనివర్సిటీ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు

యూనివర్సిటీ అభివృద్ధికి ఏం కావాలో అడగండి..

అంచనాలు తయారు చేసి ఇవ్వండి

మళ్లీ యూనివర్సిటీకి వస్తా ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా

పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు ఒక్క యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కనిపించొద్దు..

నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి

నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది

కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది

వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది

వారి ఉచ్చులో మీరు పడొద్దు

సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో

కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు

ఇదేం పైశాచిక ఆనందం



మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం

అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు

వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు

తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు..

మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి..

వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు

వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు

వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు

మీ చదువుకు ఏం కావాలో అడగండి..

ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది

## రాజన్న సన్నిధిలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించి, అనంతరం కళ్యాణమండపం లో వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనాలతో లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు ప్రోటోకాల్ సహాయక కార్య నిర్వహణ అధికారి గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు వేదాంతం శ్రీకాంతాచార్యులు,



ఓడెపు వెంకటప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బొడ్సు మహేష్ యాదవ్ తదితరాలయ ఉద్యోగుల పాల్గొన్నారు.

**పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం: సమాచార పౌర సంబందాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక వార్తా 2 లో**

## గోకుల్ చాట్ దగ్గర అమరుల స్తూపం నిర్మించాలి

## శివసేన రాష్ట్ర కార్య దర్శి ఏ సుదర్శన్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిది:ఆగస్టు 25** కోటి లోని గోకుల్ చాట్ లో 18 సంవత్సరాలు ఉగ్రవాదుల దాడిలో 33 మంది అమాయక ప్రజలు బలైనారు వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుతు శివసేన రాష్ట్ర కార్య దర్శి ఏ సుదర్శన్ నేతృత్వం లో ఆ దేవుని ప్రార్థిస్తు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది వారి కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి వినోద్ కుమార్ సురేష్ మల్లికార్జున రహీమ్ విశాల్ రాజేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించాం

ప్రజాబలం

26 ఆగస్ట్ 2025 మంగళవారం

# అమెరికా ద్వంద్వనీతి

తనకుతాను అగ్రరాజ్యంగా చెప్పుకుంటూ.. ప్రపంచ దేశాలకు పెద్దన్నలా వ్యవహరిస్తున్నానని భావిస్తున్న అమెరికా.. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-గాజా యుద్ధాల పట్ల ద్వంద నీతిని ప్రదర్శిస్తున్నది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి పరోక్ష సహకారం అందిస్తున్నారనే ఆరో పిస్తూ.. ట్రంప్ ఇప్పటికే భారత్‌పై యాభై శాతం సుంకాలు విధించారు. అంతేకాకుండా రష్యాకు సహకరించే చైనాతోపాటు ఇతర దేశాలపైనా చర్యలుంటాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సామాన్య పౌరుల మరణాల గురించి ప్రస్తావిస్తున్న అమెరికన్ ప్రెసిడెంట్‌కు.. ఇజ్రాయిల్-గాజా యుద్ధంలో మరణిస్తున్న చిన్నారులు, మహిళలు, వృద్ధుల మృత్యుఘోష వినిపించడం లేదా? ఆకలితో అలమటిస్తూ పోషకాల లోపంతో మరణిస్తున్న చిన్నారుల ఆర్తనాదాలు చెవికెక్కడం లేదా? స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు అంటూ ప్రపంచానికి ప్రవచనాలు బోధించే అమెరికా.. రెండు ప్రధాన యుద్ధాల పట్ల ద్వంద్వ నీతిని ప్రదర్శిస్తున్నది. అగ్ర రాజ్యం మాటలు, చేతల మధ్య స్పష్టమైన వైరుధ్యం కనిపి స్తున్నది. దీంతో అగ్రరాజ్యం నైతికతలో రాజకీయ ప్రయోజనాలే ప్రధానమని స్పష్టంగా అర్థమవుతున్నది. నాటోలో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ పావులు కదుపు తున్నదని తెలియగానే 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారం భించింది. అయినా 2022లో ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయగా.. దాడులను మరింత ముమ్మరం చేసింది. ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రరాజ్యాన్ని సైతం హెచ్చరించింది. అయితే సభ్యత్వం ఇవ్వాలా?వద్దా? అనే దానిపై నాటో దేశాలు ఇప్పటికీ తమ నిర్ణయాన్ని ప్రకటించకపోయినా.. రష్యా దాడులను అవి ఖండించాయి. రష్యా చర్యలను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా, ఐరోపా భద్రతకు ముప్పుగా అభివర్ణించాయి. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా చమురు, గ్యాస్, వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలు విధించాయి. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవద్దని ఇతర దేశాలపై ఒత్తిడి తెస్తున్నాయి. అంతేకాకుండా అమెరికాతోపాటు జర్మనీ, బ్రిటన్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, నెదర్లాండ్స్, పోలాండ్, లిథువేనియా వంటి యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు యుద్ధ ట్యాంకులు, యాంటీ ట్యాంక్ క్షిపణులు.. డ్రోన్లు, ఇతర ఆయుధాలు సరఫరా చేయడమే కాకుండా ఆర్థిక సహకారమందిస్తున్నాయి. మరోవైపు రష్యా ఆస్పత్రులు, పాఠశాలలపైనా దాడులు చేస్తున్నదని గగ్గోలు పెడుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన ఏడాదిన్నర తర్వాత అంటే 2023 అక్టోబర్ లో ఇజ్రాయిల్- గాజా యుద్ధం ప్రారంభమైంది. అయితే ఇక్కడ ఇజ్రాయిల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. పాఠశాలలు, ఆస్పత్రులు, సామాన్య పౌరులు నివసించే ఇండ్లు అనే తేడా లేకుండా బాంబుల వర్షం కురిపిస్తున్నది. చిన్నారులు, మహిళలు, వృద్ధులను సైతం బలితీసుకుంటున్నది. మాన వతా సహాయం అందకుండా అడ్డుగోడగా నిలిచి ఆకలి మరణాలకు కారణమవుతున్నది. కానీ ఇవేమీ అగ్రరాజ్యం అమెరికాకు కనిపించడం లేదు. అయితే గాజాపై దాడులను కనీసం ఖండించని అమెరికా.. మరోవైపు ఇజ్రాయిల్‌కు బిలియన్ డాలర్ల ఆయుధాలను సరఫరా చేస్తున్నది. యుద్ధ నేరాల విషయంలో రష్యాపట్ల కఠినంగా వ్యవహరించిన అమెరికా.. ఇజ్రాయిల్ విషయంలో మాత్రం ఐక్యరాజ్య సమితి భద్రతా మం డలిలో వచ్చిన తీర్మానాలను వీటో చేసింది. ఇజ్రాయిల్ యథేచ్ఛగా అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎటువంటి ఆంక్షలు విధించలేదు. కనీసం విమర్శించనూలేదు. గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌లో మరణాల శాతం చాలా తక్కువ. 2023 అక్టోబర్ నుంచి గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో సుమారు 60వేల నుంచి 80 వేలమంది వరకు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవు తున్నది. ఇందులో సుమారు పద్దెనిమిది వేల మంది చిన్నారులు ఉండగా, పదిహేను వేల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. పందొమ్మిది లక్షల మంది నిర్వాసితులయ్యారు. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులున్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ ఎనభై శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. అదే ఉక్రెయిన్‌లో పౌరమరణాలు పకొండు వేల వరకు మాత్రమే ఉంటాయని ఒక అంచనా. అంటే గాజాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌లో మరణాల శాతం చాలా తక్కువ. మానవ హక్కుల విషయంలో రష్యాను పదేపదే విమర్శిస్తున్న అమెరికా.. ఇదే ఇజ్రాయిల్ విషయంలో మాత్రం మౌనంగా ఉండడం అగ్రరాజ్యం ద్వంద్వ నీతికి నిదర్శనంగా నిలుస్తున్నది. అంటే మానవ హక్కులు అనేది రాజకీయ ప్రయోజనాలు సాధించేందుకు ఒక ఆయుధంలా మాత్రమే పనికొస్తున్నాయనేది స్పష్టమవుతున్నది. ఇప్పటికే బ్రెజిల్‌తో పాటు మరికొన్ని దేశాలు అమెరికా ద్వంద్వ వైఖరిని విమర్శించాయి. అగ్రరాజ్యం వహిస్తున్న ఈ వైఖరి అంతర్జాతీయ న్యాయవ్యవస్థ, నైతికతపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ప్రపంచశాంతి, స్థిరత్వానికి ఎప్పటికైనా ముప్పే.

# విద్య ద్వారానే ప్రపంచంతో పోటీ పడగలం

### రాబోయే 50 ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 25:**విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రాలు దాటి ప్రపంచంతో పోటీ పడాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లో ఓ ప్రైవేట్ సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. సామాజిక మార్పు, వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్న, సమ సమాజ స్థాపనకు విద్య ఒక్కటే మార్గం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

మన పూర్వీకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని నేటి వరకు అనేకమంది ప్రధానులు, ముఖ్యమంత్రులు తీసుకువచ్చిన విద్యాసంస్థల మూలంగా ఈ దేశం వేగంగా అభివృద్ధి సాధించింది అన్నారు. ఐఐటి, %=జుజ%, యు జి సి ఆధ్వర్యంలో పలు యూనివర్సిటీల ఏర్పాటు మూలంగా మన తెలుగు వాళ్ళు ప్రముఖ కంపెనీలకు సీఈఓ ల స్థాయికి ఎదిగారని వివరించారు.

వ్యక్తులు స్థాపించిన విద్యాసంస్థలు యూనివర్సిటీల స్థాయికి ఎదిగి అడ్వాన్సుడ్ టెక్నాలజీని బోధించే స్థాయికి చేరాయి అని తెలిపారు.

మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ భావించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం అన్నారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటిఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం, వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు.

పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 25ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లు పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 104 యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణానికి జీవో జారీ చేశాం, పాఠాలు బోధించే సిబ్బంది కూడా అక్కడే ఉండేలా వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి 500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని, వీసీల నియామకం చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్యంపై దృష్టి సారించాం అన్నారు. రాబోయే 50, వంద సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది, ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం: సమాచార పౌర సంబందాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 25:** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక కోరారు.సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, CIE రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై అభ్యంతరాలు 26వ తేదీలోగా సమర్పించాలి: జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్

### పార్టీలు వెంటనే బూత్ ఏజెంట్ల జాబితా అందజేయాలి

### జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 79 కొత్త పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదన



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 25:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ సూచన మేరకు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై అభ్యంతరాలు ఈ నెల 26వ తేదీ లోగా సమర్పించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియలో భాగంగా పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్ పై జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ... ఇప్పటివరకు ఉన్న 329పోలింగ్ స్టేషన్ల స్థానంలో 408 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించామని తెలిపారు. గతంలో 132 లొకేషన్లలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 139 లొకేషన్లలో ప్రతిపాదించామని వివరించారు. అదనంగా 79 కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ రేషనలైజేషన్ నివేదికను ఈ నెల 28వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు పంపించాల్సి ఉన్నందున, అభ్యంతరాలను 26వ తేదీ లోగా తప్పనిసరిగా సమర్పించాలని కమిషనర్ సూచించారు.

బూత్ లెవెల్ ఏజెంట్లు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 329 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవెల్ అధికారులు (%దీూా%లు) అందుబాటులో ఉన్నారని కమిషనర్ తెలిపారు. అయితే, కొన్ని రాజకీయ పార్టీలు మాత్రమే బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితా సమర్పించాయని, ఇంకా ఇవ్వని పార్టీలు వెంటనే జాబితా అందజేయాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేసిన 79 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవెల్ అధికారులను త్వరలోనే నియమిస్తామని చెప్పారు.

క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్

జనవరి 6 నుండి ఆగస్టు 15 వరకు మొత్తం 19,237 ఓటర్ల నమోదు దరఖాస్తులు అందగా, అందులో 3,767 తిరస్కరించబడ్డాయని, ఇంకా 16 పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ వివరించారు. ఫారం 6 ద్వారా వచ్చిన 5,426 దరఖాస్తుల్లో 1,478 తిరస్కరించబడ్డాయని, ఫారం 7 ద్వారా వచ్చిన 3,453 దరఖాస్తుల్లో 1,010 తిరస్కరించబడ్డాయని, 12 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 ద్వారా వచ్చిన 10,358 దరఖాస్తుల్లో 1,279 తిరస్కరించబడ్డాయని తెలిపారు.

ఈ సమావేశంలో ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల అదనపు కమిషనర్ మంగతాయారు, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ఈవోఆర్. రజనీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు, రాజకీయ పార్టీల తరఫున బహుజన్ సమాజ్ పార్టీ నుండి నందేష్ కుమార్, భారతీయ జనతా పార్టీ నుండి పి. వెంకటరమణ, పవన్ కుమార్, సుప్రియ గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి విజయ్ మల్లంగి, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) నుండి ఎం. శ్రీనివాసరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి రాజేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నుండి బి.వై. శ్రీకాంత్, విజయ రత్న, AIMIM పార్టీ నుండి సయ్యద్ ముస్తాక్ కలియుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అప్రూవర్ గా మారిన నారాయణస్వామి

తిరుపతి, ఆగస్టు 25,ఏపీ లిక్కర్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అప్రూవర్‌గా మారినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు అప్పటి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామిని ప్రశ్నించారు సిట్ అధికారులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు ఆయన బయట పెట్టినట్టు తెలుస్తోంది. తాను తప్పు చేయలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారాయన. సిట్ అడిగిన ప్రశ్నలకు తనకు తెలిసిన సమాచారం అంతా చెప్పానని శనివారం మీడియాతో ముందు ప్రస్తావించారు. ఈ కేసులో ఆయన తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఒకటి రెండుసార్లు లిక్కర్ పాలసీపై ఆయన అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు. ఈ క్రమంలో ఆయన అప్రూవర్‌గా మారినట్టు చెబుతున్నారు. అదే జరిగితే అధినేత మెడకు ఈ కేసు చుట్టుకోవడం ఖాయమని అంటున్నారు. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పల బెయిల్ పిటిషన్ విషయంలో సిట్ కొన్ని విషయాలను న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఇలాంటి సమయంలో బెయిల్ ఇవ్వలేమంటూ నిందితుల బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ లెక్కన మాజీ మంత్రి అప్రూవర్‌గా మారినట్టేనని అంటున్నారు. అదే జరిగితే అంతిమ లబ్దిదారులు చుట్టూ ఉచ్చు బిగిసుకున్నట్లే. ప్రస్తుతం నిందితులు ఇచ్చిన సమాచారాన్ని మరోసారి క్రోడీకరించే పనిలో నిమగ్నమైంది సిట్. అంతిమ లబ్దిదారుడికి నేరుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్ నోటీసు ఇవ్వగానే హైకోర్టును ఆశ్రయిస్తారు. సిట్ వేసిన ఛార్జిషీటులో ఆనాటి సీఎంని చేర్చలేదు. కాకపోతే పలుమార్లు ప్రస్తావించింది. లిక్కర్ వ్యవహారంలో ఇప్పటికే జగన్ చుట్టూ ఉండే కోటరీని అరెస్టు చేసింది. ఎంపీల నుంచి ఆ శాఖ మంత్రి వరకు విచారణ చేసింది. కాకపోతే ఓ ఎంపీని అరెస్టు చేసింది. మాజీ మంత్రి నారాయణ స్వామిని విచారించింది. నేరుగా అంతిమలబ్దిదారుడి ఎవరో పని తేల్చేపనిలో పడిందట సిట్. సెప్టెంబరులో మొదలుకానున్న అసెంబ్లీ సమావేశాల నుంచి అరెస్టు ఖాయమనే ప్రచారం సాగుతోంది.

# దగ్గుబాటికి బ్యాడ్ టైమ్ స్టార్ట్...

అనంతపురం, ఆగస్టు 25, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. తాను పార్టీ అధినాయకత్వం ప్రాపకం సంపాదించాలన్న ప్రయత్నంలో అసలుకే ఎసరు వచ్చేలా ఉంది. దగ్గుబాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. అయితే తాను లోకేశ్ నుంచి శభాష్ అనిపించుకోవాలనుకున్నారు. అందుకు జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తే లోకేశ్ కు దగ్గరవుతానని భావించాడు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకంటే నందమూరి, నారా కుటుంబాలు ఒక్కటేనన్న విషయం బహుశా దగ్గుబాటి ప్రసాద్ గుర్తించేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గత ఎన్నికల్లోనే అనూహ్యంగా దగ్గుబాటి ప్రసాద్ కు టిక్కెట్ లభించింది. రాప్తాడుకు చెందిన దగ్గుబాటి ప్రసాద్ కు అనంతపురం అర్బన్ టీడీపీ టిక్కెట్ లభించిందిఎంపీపీగా ఉన్న ఆయనకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో టిక్కెట్ దక్కించుకున్నారని అంటారు. కానీ ఎమ్మెల్యే అయిన నాటి నుంచి నియోజకవర్గంలోని సొంత పార్టీలో మిత్రులకన్నా శత్రువులు ఎక్కువయ్యారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు మరింత ముదిరి వీధినపడ్డాయి. దీంతో పాటు అనేక విషయాల్లో దగ్గుబాటి ప్రసాద్ పై వస్తున్న ఆరోపణలతో అధినాయకత్వం కూడా అప్రమత్తమయింది. ఇప్పటికే అనేక సార్లు పిలిచి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పరిస్థితుల్లో మార్పు రాలేదు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సినిమా కూడా దీనికి తోడయింది. వార్ 2 సినిమా విడుదలయిన సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తూ టీడీపీ యువత కు చెందిన నేత ధనుంజయ్ నాయుడితో మాట్లాడిన తీరును కొందరు వైరల్ చేశారు. ఇది ప్రత్యర్థుల పనేనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చెబుతున్నారు. మరొకవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. బహిరంగంగా దగ్గుబాటి ప్రసాద్ క్షమాపణ చెప్పేంత వరకూ వదలబోమని గట్టిగా హెచ్చరిస్తున్నారు. ఈరోజు కూడా రాష్ట్రం నలుమూలల నుంచి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ వచ్చి దగ్గుబాటి ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు, లోకేశ్ లుకూడా ఇటువంటి వ్యాఖ్యలకు తాము మద్దతివ్వబోమని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. దీంతో తాను అనుకున్నది ఒకటి కాగా అది బూమ్ రాంగ్ గా మారిపోవడంతో దగ్గుబాటి ప్రసాద్ కు రాజకీయంగా కష్టాలు తప్పడం లేదు

# ట్రంప్ ఎఫెక్ట్...
# రొయ్యలపై తీవ్ర ప్రభావం



ఏలూరు, ఆగస్టు 25,ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ట్రంప్ భారత్ నుంచి ఎగుమతుల సుంకం పెంచడంతో రొయ్యల పెంపకం దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రొయ్యల ఉత్పత్తి, ఎగుమతులలో ప్రథమ స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా పండించే మొత్తం రొయ్యలలో సుమారు డెబ్బయి శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. రొయ్యలు అంటే ఇష్టపడే వారు ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉండటంతో వీటి ధర కూడా ఎక్కువగా ఉంటుంది. 1990వ దశకం నుంచి రొయ్యలకు అధిక ధర లభించడంతో వాటిని ఉత్పత్తి చేసే చేరువల సంఖ్య కూడా ఎక్కువగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో పంట పొలాలను కూడా రొయ్యల చెరువులుగా మార్చి మరీ ఉత్పత్తి చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలు రొయ్యల ఉత్పత్తి కేంద్రాలుగా పేరుగాంచాయి. ఈ ఉత్పత్తి ప్రధానంగా అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుంది.కానీ ఇటీవల అమెరికా ప్రభుత్వం భారతీయ రొయ్యలపై ఇరవై ఐదు శాతం సుంకాన్ని విధించింది. ఇది ఇప్పటికే ఉన్న యాంటీ-డంపింగ్ డ్యూటీలు, కౌంటర్‌వైలింగ్ డ్యూటీలకు అదనంగా ఉండటంతో, మొత్తం రుసుము 30 నుంచి 37 శాతం వరకు పెరిగింది. ఈ భారీ సుంకాల కారణంగా అమెరికా మార్కెట్లో భారత రొయ్యల కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు.

ఎక్వడార్, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాలు తక్కువ రుసుములతో రొయ్యలను అమెరికాకు సరఫరా చేస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.. ట్రంప్ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ లోని రొయ్యల రైతులపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. అమెరికా మార్కెట్లో డిమాండ్ తగ్గిపోవడంతో ఎగుమతిదారులు కొనుగోలు ఆర్డర్లను తగ్గించడంతో రొయ్యల రైతులు ఇబ్బందులు పడుతున్నార. రొయ్యలు మామూలుగా అయితే ఎగుమతి ధర కిలోకు 270 రూపాయల నుంచి 300 రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు మరింత పడిపోయింది. దేశీయ మార్కెట్ లోనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు మూడు లక్షల మంది రొయ్యల సాగులో నేరుగా ఉపాధి పొందుతుండగా, ప్యాకింగ్, ప్రాసెసింగ్, ఐస్ తయారీ, రవాణా, ఫీడ్ ఉత్పత్తి వంటి అనుబంధ రంగాల్లో మరికొన్ని లక్షల మంది ఆధారపడుతున్నారు.

రొయ్యలకు గిట్టుబాటు ధర లభించకపోతే వీళ్లంతా ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశాలున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు.

# విశాఖపట్నంలో టెస్ట్ బెడ్ ప్రతిపాదనలు

విశాఖపట్టణం, ఆగస్టు 25, దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు కేంద్రం 'మిషన్ మౌసం' ద్వారా టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తీర ప్రాంత అధ్యయనం కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక పరికరాల ద్వారా సేకరించిన సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు వాతావరణ పరిశోధనలకు ఉపయోగించనున్నారు. తుఫానులను ముందుగా గుర్తించేందుకు మొబైల్ రాడార్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా విపత్తుల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు.

కేంద్రం దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు.. అంచనాల్లో కచ్చితత్వంపై ఫోకస్ పెట్టింది. దీని కోసం 'మిషన్ మౌసం' ద్వారా దేశంలో చాలా చోట్ల టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పుణెలోని ఐఐటీఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ) ఆధ్వర్యంలో ఈ టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఏపీలోని సాగర తీర నగరం విశాఖపట్నంలో.. తీర ప్రాంత అధ్యయనం కోసం కోస్టల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ టెస్ట్‌బెడ్ (ఏఆర్టీ) ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. గత ఏడాది మార్చిలో మధ్యప్రదేశ్‌లోని సీహోర్‌లో రూ.125 కోట్లతో ఏర్పాటు చేసిన టెస్ట్‌బెడ్‌ను ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ, ముంబై, చెన్నైలలో కూడా అర్బన్ టెస్ట్‌బెడ్‌లను కూడా ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారు.విశాఖపట్నంలో దేశంలోనే మొదటిసారిగా వాతావరణాన్ని అంచనా వేయడానికి 30 అత్యాధునిక పరికరాలు రానున్నాయి. ఈ పరికరాలు గాలిలో ఉండే చిన్న రేణువులు (ఏరోసోల్స్), మేఘాలు, గాలులు, రేడియేషన్ వంటి వాటిని గమనిస్తాయి. ఈ సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు భవిష్యత్తులో పరిశోధనల కోసం ఉపయోగించుకోవచ్చు.

ఈ సమాచారాన్ని భవిష్యత్తులో పరిశోధనలు చేసే విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు అందిస్తారు. దీనివల్ల వాతావరణం గురించి మరింత లోతుగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది అంటున్నారు.

మా మంచి బాబుగారూ.. చంద్రబాబుకు దిష్టి తీసిన మహిళ..అమెరికాలోని నోవా (నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్) సంస్థ తుఫానులు, హరికేన్లను తెలుసుకోవడానికి మొబైల్ రాడార్లను వాడుతోంది. ఇప్పుడు అలాంటి రాడార్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రాడార్ ఉన్న వాహనం తూర్పు తీరంలో తిరుగుతూ వాతావరణాన్ని గమనిస్తుంది. తద్వారా తుఫానులు వచ్చే సమయాన్ని అంచనా వేయవచ్చు. ఈ రాడార్లను ట్రక్కుల వెనుక అమర్చుతారు.. వీటిని డాప్లర్ రాడార్లు అంటారు. విపత్తులు సంభవించే సమయంలో వాతావరణ పరిస్థితులను తెలుసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయి.

తుఫానుల గురించి ముందుగానే తెలుసుకోవచ్చు. ప్రతి ఏటా కుండపోత వర్షాలు, వరదలు, వడగాలుల వల్ల చాలా నష్టం జరుగుతోంది. ఈ నష్టాన్ని తగ్గించుకుంటేనే ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగగలం అంటున్నారు. అందుకే ప్రభుత్వం, ఇతర సంస్థలు దీనిపై శ్రద్ధ పెడుతున్నాయంటున్నారు. దీనివల్ల నష్టాన్ని కొంతమేర తగ్గించవచ్చంటున్నారు.

# తప్పుతున్న వైసీపీ అంచనాలు

విజయవాడ, ఆగస్టు 25,చంద్రబాబు అపర మేధావి. ఎలాంటి పరిస్థితులు నైనా తట్టుకోగలరు. ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించగలరు. అపజయం ఎదురైందని కృంగిపోరు. విజయం దక్కిందని విరుచుకుపడరు. గెలుపోటములను సమానంగా తీసుకునే నాయకుడు. అందుకే ఆయన ఈ సక్సెస్ను సాధించారు. 2004లో టిడిపి అధికారం కోల్పోయింది. 2009లో సైతం రెండోసారి పరాజయం చవిచూసింది. ఇక ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ 2014లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2019లో అయితే ఘోర పరాజయం ఎదురైంది. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న చంద్రబాబు ఒకానొక దశలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదురైన పరాభవాన్ని తట్టుకోలేక పోయారు. ఏకంగా రోదించారు. కానీ ఆ రోదన నుంచి పుట్టుకొచ్చిన పట్టుదలతో.. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి 2024లో ఘన విజయం సాధించారు. కానీ చంద్రబాబుతో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డికి అనుభవం తక్కువ. ఇప్పుడు కూడా చంద్రబాబును తక్కువగా ఆలోచన చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. 2029 మనదేనని చెబుతున్నారు.జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు సోషల్ మీడియా ప్రచారాన్ని వాడుకుంటారు. ఇప్పుడు కూడా ఆయన చేస్తోంది అదే. అమరావతి మునిగిపోయిందని.. వికలాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని.. పథకాలు అమలు చేయడం లేదని.. రాష్ట్రంలో పాలన ఘోరంగా ఉందని.. శాంతిభద్రతలకు తీరని విఘాతం కలుగుతోందని.. ఇలా చాలా రకాల ఆరోపణలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ తరఫున ప్రచారం చేస్తూనే ఉన్నారు. కేవలం సోషల్ మీడియా ప్రచారాన్ని మాత్రమే నమ్ముకుంటున్నారు. కానీ దానిని ఎలా తిప్పి కొట్టాలో చంద్రబాబుకు తెలుసు. ప్రస్తుతం చంద్రబాబు చేస్తోంది అదే. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్మోహన్ రెడ్డిని ప్రజల్లో ఎలా చులకన చేయాలో ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారు చంద్రబాబు. దానిని గ్రహించలేకపోతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.సోషల్ మీడియాలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పేందుకు చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపిస్తున్నారు. వచ్చే నెలలో ప్రధాని మోదీని తెప్పించి అమరావతిలోని ఐకానిక్ భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. దానికి మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నట్లు ఆధారాలతో సహా చూపించగలుగుతున్నారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటివి ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా అమలు చేయగలుగుతున్నారు. దీంతో ప్రజల్లో కూడా ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది.

సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాలను ఒక పద్ధతి ప్రకారం తిప్పి కొడుతున్నారు. మునిగిపోయింది అమరావతి కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని తేల్చి చెబుతున్నారు. ఇవి ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. కానీ వీటిని గుర్తించలేకపోతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు సీనియారిటీ, జగన్మోహన్ రెడ్డి అనుభవ లేమి వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఏపీకి మరో ప్రతిష్టాత్మక సంస్థ

విజయవాడ, ఆగస్టు 25, ఏపీలో మరో ప్రతిష్టాత్మక సంస్థ కొలువుదీరనుంది. రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం విజయవాడ సమీపంలో భూములను అన్వేషిస్తున్నారు. 15 ఎకరాల్లో ఈ ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు మనదేశంలో ఇప్పటి వరకూ రెండుచోట్ల మాత్రమే ఐఐపీఎం ప్రాంగణాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటయ్యేది మూడోది కానుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏపీలో కొలువుదీరనున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) ఏపీలో తమ బ్రాంచిని నెలకొల్పనున్నట్లు సమాచారం. విజయవాడలో ఇందుకు అనువైన భూమిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడకు సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించిన అనంతరం.. భవన నిర్మాణాల కోసం కేంద్రం నిధులు కేటాయించనుంది.మరోవైపు ప్రస్తుతం మన దేశంలో రెండు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటైతే మూడోది కానుంది. కర్ణాటక, అస్సాం రాష్ట్రాలలో మాత్రమే ఐఐపీఎంలు ఉండగా.. తాజా ప్రతిపాదనలు ఫలించి కార్యరూపం దాల్చితే ఆంధ్రప్రదేశ్ కూడా వాటి సరసన చేరనుంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం విజయవాడలో ఐఐపీఎం కోసం భూమి కేటాయించి.. అందులో నిర్మాణాలు జరిగేందుకు కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి వరకూ ట్రైనింగ్, రీసెర్చ్ కార్యకలాపాల కోసం విజయవాడలో ఓ భవనంలో ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా అగ్రికల్చరల్ ఎగ్జిపోర్టు బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్ అండ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులలో బోధన జరగనుంది. యూజీ, పీజీ రెండు విభాగాల్లో కోర్సులు ఉంటాయి. ఏపీలో ఏర్పాటు చేసే ఐఐపీఎం ప్రాంగణంలో అండర్ గ్రాడ్యుయేట్‌లో 60, పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయని అధికారులు చెప్తున్నారు.1993లో బెంగళూరులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ స్థాపించారు. ఆగ్రోబిజినెస్, ప్లాంటేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చరల్ ఎగ్జిపోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తూ ఉంటుంది. వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రత్యేక ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం దీని ఏర్పాటు వెనుక ఉద్దేశం.

# టీడీపీ, జనసేన మధ్య ప్రకాష్ రాజ్ చిచ్చు...

కాకినాడ, ఆగస్టు 25, ఏపీలోకూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే ఉంది. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయి. కిందిస్థాయితోపాటు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడుతోంది. అయినా సరే ఎప్పటికప్పుడు ఇరు పార్టీల అధినేతలు సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం నడుస్తుందని.. చంద్రబాబు నాయకత్వంలోనే పనిచేస్తామని పవన్ కళ్యాణ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానివ్వనని కూడా తేల్చి చెప్పారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందుతోంది. తెలుగుదేశం పార్టీకి బిజెపి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కానీ ఎక్కడో లోలోపల గత అనుభవాల దృష్ట్యా.. పవన్ కళ్యాణ్ ను పట్టుకొని బిజెపి పొలిటికల్ డ్రామాకు తెరతీస్తుందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. సరిగ్గా ఇదే అనుమానం వ్యక్తం చేశారు నటుడు ప్రకాష్ రాజ్. పవన్ కళ్యాణ్ పట్ల చంద్రబాబుకు అనుమానం వచ్చేలా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. అందరూ అనుమానపు చూపులు చూసేలా ఈ ట్వీట్ ఉందిఇటీవల కేంద్ర ప్రభుత్వంఒ వివాదాస్పద బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఏదైనా కేసులో అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైల్లో ఉంటే.. 31 వ రోజు రాజీనామా చేయకుండా పదవి కోల్పోవాల్సి ఉంటుంది. అటువంటి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం పొందాక.. ఉభయసభల్లో చర్చించి సవరణలు తీసుకొచ్చి ఆమోదం పొందాలని బిజెపి అధినాయకత్వం భావిస్తోంది. ఈ బిల్లు పరిధిలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను చేర్చారు. పారదర్శక పాలన, నేర సంస్కృతిని నియంత్రించేందుకే ఈ సంచలన బిల్లు ప్రవేశపెట్టినట్లు బిజెపి చెబుతోంది. అయితే విపక్ష ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను అచేతనంగా చేసేందుకేనని విపక్షాలు అనుమానిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.అయితే బిజెపి( విధానాలను ఎప్పుడు వ్యతిరేకిస్తుంటాడు నటుడు ప్రకాష్ రాజ్. అయితే ఈ బిల్లును ఏపీ రాజకీయాలతో ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. మహాప్రభు నాకు చిన్నపాటి సందేహం. ప్రస్తుత ముఖ్యమంత్రిని, మాజీ ముఖ్యమంత్రిని పక్కకు తప్పించి.. మీకు ఇష్టమైన డిప్యూటీ సీఎంను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకేనా ఈ బిల్లు అంటూ ప్రశ్నించారు. ఇది విపరీతంగా వైరల్ అవుతుంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును ఏపీ రాజకీయాలకు ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ సంధించిన ఈ ప్రశ్న ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. ప్రస్తుతం చంద్రబాబు, పవన్ మధ్య మంచి బంధం కొనసాగుతోంది. కానీ పవన్ చర్యలపై అనుమానం కలిగేలా, కేంద్రంపై చంద్రబాబుకు సందేహం రేగేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది. ఇప్పటికే బిజెపి చాలా రాష్ట్రాల్లో మిత్రపక్షాల మధ్య అగాధం రేపింది. ఒక పక్షాన్ని నిలువరించేందుకు మరో మిత్రపక్షంతో కుట్ర చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు చంద్రబాబు విషయంలో సైతం పవన్ తో ఆ పని చేయిస్తుందని అర్థం వచ్చేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది.

# ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు
# చేతలు మీదుగా కొత్త స్మార్ట్
# రేషన్ కార్డులు పంపిణీ

తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు చేతలు మీదుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం కానుంది. క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ కార్డులను ప్రభుత్వం తయారు చేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో అక్రమాలకు చెక్ పెట్టవచ్చు. నగరంలో 66,243 స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. నగరంలోని 102 చౌకదుఖాణాల ద్వారా రేషన్ సరుకులు లబ్దిదారులకు చేరవేస్తున్నాం. రేషన్ సరుకులు పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చిందిః. కొత్త రేషన్ కార్డులు వచ్చే నెల ( సెప్టంబర్ ) నుంచి అందిస్తాం. కొత్త రేషన్ కార్డుల నమోదు నిరంతర ప్రక్రియ...ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కొత్త కార్డులు ప్రజలకు ఇవ్వలేదు. వైసిపి పాలనలో రేషన్ బియ్యం అక్రమంగా తరలించి పేదల పొట్ట కొట్టారుః. రేషన్ అక్రమాలకు తావు లేకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు తీసుకొచ్చిందని అన్నారు.

# టీడీపి గూటికి వైసీపీ నేత కొడుకు

ఒంగోలు, ఆగస్టు 25, ఏపీ రాజకీయాల్లో చంద్రబాబుకు సమకాలీకులు చాలామంది ఉన్నారు. కొందరు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోగా వారి వారసులను బరిలో దించారు. అయితే ఇటువంటి నాయకులంతా ఎక్కువగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. ఒకరిద్దరు సైతం ఇతర పార్టీల్లో కొనసాగుతున్నారు. కానీ తమ పిల్లలకు సరైన రాజకీయ భవిష్యత్తు ఇవ్వలేదన్న బెంగ వారిని వెంటాడుతోంది. అటువంటి వారిలో సీనియర్ నేత కరణం బలరాం ఒకరు. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు బలరాం. 1978లో చంద్రబాబుతో పాటు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా అడుగుపెట్టారు. కానీ బలరాం కు ఒక లోటు ఉంది. మంత్రి పదవి నిర్వర్తించలేకపోవడం ఆయనకు ఉన్న లోటు. ప్రస్తుతం తన కుమారుడు వెంకటేష్ కు సరైన రాజకీయ భవిష్యత్తు కల్పించాలన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ క్రియాశీలకంగా లేరు. వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడికి మంచి అవకాశం చూపించాలన్న ప్రయత్నంలో ఆయన ఉన్నారు.మొన్నటి ఎన్నికల్లో కరణం బలరాం కుమారుడు వెంకటేష్ చీరాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు కరణం బలరాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఓ వివాహ వేడుకలో చంద్రబాబును కలిశారు బలరాం. ఇద్దరూ కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. దీంతో బలరాం టిడిపిలోకి ఎంట్రీ ఇస్తారని తెగ ప్రచారం జరిగింది. ఆయన సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండడంతో తిరిగి చేరిక ఖాయమని టాక్ నడిచింది. అయితే ఏడాది అవుతున్న బలరాం విషయంలో ఎటువంటి కదలిక లేదు. అయితే బలరాం ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది.రాజకీయాల్లో కరణం బలరాం ది సుదీర్ఘ నేపథ్యం. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారు. ప్రకాశం జిల్లాలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వచ్చారు. ప్రకాశం జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవారు. కానీ 2019 ఎన్నికల్లో గెలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఫిరాయించారు. అదే తన తప్పిదంగా బలరాం భావిస్తున్నారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వ్యాపార పరంగా ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి అయిష్టగానే ఆయన కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఆయన పునరాలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీని వీడడం తప్పుడు చర్యగా అభిప్రాయపడ్డారు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండడం శ్రేయస్కరం కాదని భావిస్తున్నారు. పూర్వాశ్రమం తెలుగుదేశం పార్టీ వైపు ఆయన చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కరణం బలరాం. అప్పట్లో ఒంగోలు పర్యటనకు వచ్చిన ఇందిరా గాంధీ పై దాడికి ప్రయత్నం జరిగింది. ఆమెను కాపాడడం ద్వారా మరింత ప్రాచుర్యం పొందారు బలరాం. 1978లో కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించడంతో ఒంగోలు నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అదే సమయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నేతలు సైతం తొలిసారిగా ఎమ్మెల్యేలు అయ్యారు. టిడిపి ఆవిర్భావం తర్వాత ఎన్టీఆర్ పిలుపుమేరకు ఆ పార్టీలో చేరారు. వరుసగా ఆ పార్టీ నుంచి ఐదు సార్లు గెలిచారు. 1999లో ఒంగోలు ఎంపీ స్థానానికి పోటీ చేసి గెలిచారు. 2019 ఎన్నికల్లో చీరాల నుంచి చాన్స్ ఇచ్చారు చంద్రబాబు. అయితే జగన్ ప్రభంజనంలో టిడిపి కొట్టుకుపోయింది. కానీ చీరాల నుంచి బలరాం గెలిచారు. కొద్ది రోజులకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. మొన్నటి ఎన్నికల్లో బలరాంకు బదులు కుమారుడు వెంకటేష్ పూర్తి చేసి ఓడిపోయారు.గత కొద్దిరోజులుగా కరణం బలరాం తో పాటు కుమారుడు వెంకటేష్ సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం అంతంత మాత్రమే. తన పూర్వాశ్రమం అయిన తెలుగుదేశం పార్టీ నుంచి కుమారుడు వెంకటేష్ భవిష్యత్తుపై మంచి భరోసా వస్తే పార్టీ మారడం ఖాయమని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి సంతనూతలపాడు నియోజకవర్గం రిజర్వేషన్ మారుతుందని.. అదే జరిగితే ఆ స్థానం నుంచి తన కుమారుడిని పోటీకి దించాలని బలరాం భావిస్తున్నారట. అందుకే పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారట. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బెట్టింగ్ యాప్.. ఫస్ట్ వికెట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే

బెంగళూరు, ఆగస్టు 25 (న్యూస్ పల్స్) కళ్ళు చెదిరే నోట్ల కట్టలు. అన్ని 500 రూపాయలే. ఇదేదో మాఫియా వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్న డబ్బు కాదు. సంఘ విద్రోహ శక్తుల నుంచి స్వీకరించింది కాదు.. ఒక ఎమ్మెల్యే డెన్ నుంచి బయటికి లాగింది.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 కోట్లు.. మొత్తం నగదే. దీనికి తోడు ఆరు కోట్ల బంగారు ఆభరణాలు కూడా.. ఈ స్థాయిలో నగదు, బంగారం ఒక ఎమ్మెల్యే దగ్గర్నుంచి లభించింది. ఆ ఎమ్మెల్యే పేరు కేసి వీరేంద్ర పప్పీ.. అతడు కర్ణాటక కాంగ్రెస్ పార్టీ నుంచి గత ఎన్నికల్లో గెలిచాడు. మొదటినుంచి కూడా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహించడంలో పప్పీ సిద్ధహస్తుడు. సరిగ్గా నరేంద్ర మోడీ తీసుకొచ్చిన చట్టాన్ని నిన్ననే రాష్ట్రపతి ఆమోదించారు. ఆన్లైన్ బెట్టింగ్ బిల్లుపై సంతకం చేశారు. సంతకం చేయడం ఆలస్యం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ విరుచుకుపడింది. భారీ స్థాయి నెట్వర్క్ ను బద్దలు కొట్టింది.పప్పీ సిక్కిం లో అరెస్టయ్యారు. గత కొద్దిరోజులుగా కేంద్ర దర్యాప్తు సంస్థ విస్తృతంగా దేశవ్యాప్తంగా సోదాలు చేస్తోంది. ఇందులో భాగంగానే పప్పీ బాగోతం బయటపడింది. ఈ దర్యాప్తులో భారీగా అక్రమ నెట్వర్క్ బయటపడింది. దుబాయిలో అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న క్యాసినోలు.. గేమింగ్ కార్యకలాపాలు.. అక్రమ వ్యవహారాలు చాలావరకు బయటపడ్డాయి.. కేంద్ర దర్యాప్తు సంస్థ గత కొద్దిరోజులుగా సిక్కిం, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవా వంటి ప్రాంతాల్లో సిద్ధంగా దాడులు నిర్వహించింది. ముఖ్యంగా గోవాలోని పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ సెవెన్ క్యాసినో, బిగ్ డాడి క్యాసినో వంటి వాటిపై దాడులు చేసింది.. ఈ దాడుల్లో కేసి వీరేంద్ర బాగోతాలు బయటపడ్డాయి. అతడు కింగ్ 567, రాజా 567 వంటి బెట్టింగ్ వెబ్ సైట్ లు నిర్వహిస్తున్నాడు.తడు సోదరుడు తిప్పేస్వామి దుబాయ్ కేంద్రంగా కాల్ సెంటర్ సేవలు.. గేమింగ్ కార్యకలాపాలు.. ఇతర వ్యవహారాలకు సంబంధించిన సంస్థలను చూసుకుంటున్నాడు.. అధికారులు స్వాధీనం చేసుకున్న పన్నెండు కోట్ల నగదులో కోటి వరకు విదేశీ కరెన్సీ ఉంది.. ఆరు కోట్ల విలువైన బంగారు ఆభరణాలలో 10 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయి. విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి.. దీనికి తోడు ఎంజీఎం, బెల్లా జియో, మెట్రోపాలిటన్, మెరీనా, క్యాసినో జువెల్ వంటి అంతర్జాతీయ క్యాసినో మెంబర్షిప్ కార్డులు ఉన్నాయి. తాజ్, హయత్, దీ లీలా వంటి లగ్జరీ హోటల్లో మెంబర్షిప్ కార్డ్స్ లు కూడా ఉన్నాయి.అత్యధిక వ్యాల్యూ ఉన్న క్రెడిట్, డెబిట్ కార్డులు కూడా ఉన్నాయి. ఇంతే కాదు సిక్కిం రాజధాని గ్యాంగ్ టాక్ లో ఒక కాసినో ను లీజుకు తీసుకొని.. నడిపించే ప్రయత్నాలలో వీరేంద్ర ఉన్నట్టు తెలుస్తోంది. వీరేంద్రకు సోదరుడైన కేసీ నాగరాజ్, మేనల్లుడు పృథ్వి ఎన్ రాజ్ కు సంబంధించిన 17 బ్యాంకు ఖాతాలను, రెండు లాకర్లను కేంద్ర దర్యాప్తు సంస్థ స్తంభింపజేసింది.. వారికి సంబంధించిన ఆస్తి పత్రాలను కూడా తమ స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేను సిక్కిం రాజధాని మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. విచారణ కోసం కర్ణాటక రాజధానికి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# పదేళ్లలో 32 వేల కిలోల బంగారం సీజ్

ముంబై, ఆగస్టు 25 క్కలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది.. కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు?వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండకు సంబంధించిన లెక్కలను వెల్లడించింది. వేల కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారం?ప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారం?అక్షరాలా 31,772.34 కిలోలట..! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023?24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ?తాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.

ఏ సంవత్సరంలో ఎంత మొత్తంలో సీజ్ చేశారంటే

2015-16 ? 2,972.07 కిలోల గోల్డ్ సీజ్

2016?17 ? 1,520.24 కిలోలు

2017?18 ? 3,329.46 కిలోలు

2018?19 ? 4,292.29 కిలోలు స్వాధీనం

2019?20 ? 3,626.85 కిలోలు

2020?21 ? 1,944.39 కిలోల బంగారం

2021?22 ? 2,172.11 కిలోలు

2022?23 ? 4,342.85 కిలోలు

2023?24 ? 4,971.68 కిలోల గోల్డ్ సీజ్

2024?25 ? 2,600.40 కిలోల బంగారం సీజ్

బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి? 2015?16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016?17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017?18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018?19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019?20లో 4,784 కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020?21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది.

2021?22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022?23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023?24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024?25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.

ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# ఔటర్ రింగ్ రోడ్ అడుగులు

విజయవాడ, ఆగస్టు 25, అమరావతి ప్రాంత అభివృద్ధి వేగం పెరుగుతోంది. ముఖ్యంగా రాజధానిని చుట్టుముట్టే రహదారి ప్రాజెక్ట్ అయిన అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెట్టింది. వట్టిచేరుకు, చేబ్రోలు, పరిసర గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పొడవు దాదాపు 190 కిలోమీటర్లు ఉండగా, ఇది అమరావతిని విజయవాడ, గుంటూరు, తెనాలి నగరాలతో బలమైన కనెక్టివిటీ కలిగేలా రూపుదిద్దుకుంటోంది. ఒకప్పుడు 70 మీటర్ల వెడల్పుతో ఆమోదం పొందిన ఈ రహదారి, ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో నిర్మించబడబోతోంది. ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది, దీంతో ఈ ప్రాజెక్ట్ మరింత ఆధునికత, భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా తీర్చిదిద్దబడుతోంది. అమరావతి అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కీలక నిర్ణయం వెనుక ఉన్న కారణం భవిష్యత్ దృష్టి. మొదట్లో 70 మీటర్ల వెడల్పుతో సిక్స్-లేన్ రోడ్‌గా నిర్మాణం జరగాల్సి ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో ట్రాఫిక్ పెరుగుదల, రహదారి వినియోగం దృష్ట్యా సిఎం చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి, 140 మీటర్ల వెడల్పు కలిగిన రహదారికి గ్రీన్ సిగ్నల్ తెప్పించారు. ఈ మార్పు వల్ల కేవలం రహదారిగా కాకుండా స్మార్ట్ రోడ్ గా మారబోతోంది. రోడ్ ఇరువైపులా సర్వీస్ లేన్లు, వాణిజ్య అభివృద్ధికి అనువైన జోన్లు, భవిష్యత్‌లో 8 లేన్ల విస్తరణకు తగిన స్థలాన్ని ఈ డిజైన్ కల్పిస్తోంది. ప్రస్తుతం వట్టిచేరుకు, చెబ్రోలు, పక్క గ్రామాల్లో సర్వే పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లోని రైతులు, భూస్వాములతో చర్చలు జరిపి, నష్టపరిహారం ప్యాకేజీలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల వచ్చే మార్పులు స్థానికులకు కొత్త అవకాశాలను తెరవనున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ఇప్పటికే ఈ ప్రాంతాలపై దృష్టి పెట్టింది. కొత్త రహదారులు, మెరుగైన కనెక్టివిటీతో రాబోయే రోజుల్లో అమరావతి ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందనుంది. అమరావతి ప్రాజెక్ట్‌లో ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం రాజధాని నగరాన్ని మాత్రమే కాదు, విజయవాడ, గుంటూరు, తెనాలి వంటి కీలక నగరాలను కూడా కలుపుతుంది. ఈ రహదారి ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఉదాహరణకు, గుంటూరులో నుండి అమరావతికి వెళ్లడానికి ఇంతకుముందు పట్టే సమయం సగానికి తగ్గిపోతుంది. అదనంగా, రెండు లింక్ రోడ్లు కూడా నిర్మించబడతాయి. ఒక లింక్ రోడ్ చినకాకాణి నుంచి తెనాలి వరకు, మరొకటి నరకోడూరు సమీపంలో గుంటూరును కలుపుతూ ఉంటుంది. ఈ లింక్ రోడ్లు ప్రాంతీయ రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి, ప్రజల రాకపోకలను మరింత సులభతరం చేస్తాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతి పరిసర ప్రాంతాల ఆర్థిక దృశ్యం పూర్తిగా మారిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ సెక్టార్, విద్యా సంస్థలు, హాస్పిటాలిటీ రంగం ఈ ప్రాంతాల వైపు ఆకర్షితమవుతాయి. భూసేకరణ వల్ల తక్షణం కొన్ని సవాళ్లు ఎదురైనా, దీర్ఘకాలిక దృష్టిలో ఇది ప్రాంత అభివృద్ధికి పునాది అవుతుంది. ఆధునిక రహదారులు కేవలం ప్రయాణ సౌకర్యాన్ని మాత్రమే కాదు, పెట్టుబడులను ఆకర్షించే శక్తిగా కూడా పనిచేస్తాయి. భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. భూమి కోల్పోతున్న వారికి తగిన నష్టపరిహారం అందేలా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి సమన్వయంతో ముందుకు సాగుతున్న ఈ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ప్రాజెక్ట్ భవిష్యత్‌లో విస్తరణకు అనువుగా డిజైన్ చేయబడింది. వచ్చే 20 నుంచి 30 ఏళ్లలో ట్రాఫిక్ పెరుగుదల, జనాభా వృద్ధి దృష్ట్యా ఈ రహదారి సామర్థ్యాన్ని రెట్టింపు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇది సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉత్సాహం నెలకొంది. స్థానిక వ్యాపారులు, పెట్టుబడిదారులు ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రహదారి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, ఆర్థిక అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. గుంటూరు, తెనాలి, విజయవాడ ప్రాంతాల రైతులు తమ పంటలను వేగంగా, తక్కువ ఖర్చుతో మార్కెట్లకు తీసుకెళ్లగలరు.

రవాణా ఖర్చులు తగ్గడం వలన వ్యాపారాలు లాభాలు పొందుతాయి. సమగ్రంగా చూస్తే, అమరావతి ప్రాజెక్ట్ కేవలం ఒక రహదారి కాదు, ప్రాంత అభివృద్ధి పథానికి మార్గదర్శకం. భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా, సాంకేతికత, ఆధునికత కలగలిసిన ప్రణాళికతో అమరావతి ప్రాంతానికి కొత్త ఊపిరి ఇస్తోంది. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతి రాజధాని ప్రాంతం దేశంలోని ఆధునిక నగరాల సరసన నిలుస్తుందనడం అతిశయోక్తి కాదు.

# కష్టమర్లకు టెలికాం ప్రొవైడర్ల షాక్...

ముంబై, ఆగస్టు 25, (న్యూస్ పల్స్) రోజులు పెరుగుతున్న కొద్ది ఇంటర్నెట్ ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు అతి తక్కువ ధరకే అన్లిమిటెడ్ డేటాను పొందిన వినియోగదారులు రానున్న రోజుల్లో ఎక్కువ ధర పెట్టి డేటాను వినియోగించే పరిస్థితి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొందరు టెలికాం నిపుణులు చెబుతున్నారు. రెండేళ్ల కింద ఉన్న టెలికాం ధరలకంటే ఇప్పుడు ఎక్కువగా పెరిగాయి. ఇప్పుడు మళ్లీ పెరిగే అవకాశం ఉందని తెలుస్తుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. త్వరలో జియో, ఎయిర్టెల్ రీఛార్జ్ ధరలు పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని ముఖ్యమైన ప్లాన్లను రద్దు చేశాయి. ఆ వివరాల్లోకి వెళితే..జియో మార్కెట్లోకి వచ్చినా కొత్తలో అతి తక్కువ ధరకే రీఛార్జ్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో చాలామంది ఇతర నెట్వర్క్ ఉన్నవారు జియో కి మారి తక్కువ ధరకే రీఛార్జ్ ను పొందారు. అయితే కొందరు ఎయిర్టెల్ నెట్వర్క్ ను కూడా వాడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతా నెట్వర్క్ లు అన్ని తగ్గిపోయి జియో, ఎయిర్టెల్ మధ్య పోటాపోటీ నెలకొంది. ధరలు సైతం ఈ రెండు నెట్వర్క్ లు సమానంగా పెంచుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఒక నెట్వర్క్ ధరలు పెంచితే.. మరో నెట్వర్క్ వినియోగదారులు మారేవారు. కానీ ఇప్పుడు సంస్థలు అన్నీ కలిసి ఒకేసారి ధరలు పెంచుతున్నాయి .వచ్చే ఆరు నెలల్లో ఈ రెండు నెట్వర్క్ ల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని టెలికాం నిపుణులు తెలుపుతున్నారు. అయితే తాజాగా ఈ రెండు సంస్థలకు చెందిన ముఖ్యమైన రీఛార్జ్ ప్లాన్లను రద్దు చేశారు. జియో లో రూ. 209 రీఛార్జ్ ను రద్దు చేసింది. ఈ అమౌంట్ తో రీఛార్జ్ చేసుకుంటే ప్రతిరోజు ఒక జిబి డేటా వచ్చేది. ఇలా 22 రోజులపాటు గడువు ఉండేది. అలాగే రూ.249 రీఛార్జ్ ప్లాన్ కూడా రద్దు చేసింది. దీనిని రీచార్జ్ చేసుకుంటే ప్రతిరోజు ఒక జీబీ డేటా తో 28 రోజులపాటు వ్యాలిడిటీ ఉండేది. అయితే వీటి స్థానంలో ప్రస్తుతం రూ. 299 చేర్చింది. దీన్ని రీఛార్జ్ చేసుకుంటే ప్రతిరోజు 1.5 జిబి తో 28 రోజుల గడువు ఉంటుంది. గతంలో కంటే ఇప్పుడు వినియోగదారులు దాదాపు 50 రూపాయలు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. గడువు తేదీ అలాగే ఉన్నా.. 500 ఎంబి డేటాను పెంచారు.సంస్థ కూడా రూ.299 ప్లాన్ ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే ఇప్పుడు ఎయిర్టెల్ సిమ్ ఉన్నవారు దీనినే రీఛార్జ్ చేసుకోవచ్చని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న ప్లాన్ల ధరలు మరో ఆరు నెలల్లో పెరిగే అవకాశం ఉందని టెలికాం నిపుణులు తెలుపుతున్నారు.

# కోమటిరెడ్డి రహస్య సమావేశం... ఏం జరుగుతోంది...

హైదరాబాద్, ఆగస్టు 25, కాంగ్రెస్ అంటేనే కలహాల పార్టీ. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేరు. అనైక్యత కారణంగా పదేళ్లు తెలంగాణలో అధికారానికి దూరమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినా.. దానిని నిలబెట్టుకోవడం ఓ సవాల్‌గా మారింది. ఏడాదిపాటు పాలన సాఫీగా సాగింది. ఇప్పుడు అంతర్గత కలహాతో సతమతమవుతోంది. మంత్రివర్గ విస్తరణ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తికి కారణమైంది. అది క్రమంగా పార్టీ చీలికకు దారితీసే అవకాశం కనిపిస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా 25 మంది ఎమ్మెల్యేలతో రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం గురించి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం రేవంత్ రెడ్డికి చేరడంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపులకు దారితీసే అవకాశం ఉంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసంతృప్తితో ఉన్నారు. ఈ అసంతృప్తికి ప్రధాన కారణం మంత్రి పదవి రాకపోవడం. 2023లో రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి తిరిగి చేరినప్పుడు, మంత్రి పదవి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, 2023 డిసెంబర్‌లో, 2024 జూన్‌లో కేబినెట్ విస్తరణలో ఆయనకు అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో, రాజగోపాల్ రెడ్డి రేవంత్ రెడ్డి నాయకత్వ శైలిని, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, తీవ్ర విమర్శలు చేశారు. ఈ అసంతృప్తే రహస్య సమావేశానికి దారితీసినట్లు తెలుస్తోంది.రెండు రోజుల క్రితం జరిగిన ఈ రహస్య సమావేశంలో 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు సమాచారం. ఈ సమావేశం గురించి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం రేవంత్ రెడ్డికి చేరడంతో, పార్టీలో అప్రమత్తత నెలకొంది. రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు తెలుస్తోంది, ఇది పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారనే ఊహాగానాలకు దారితీస్తోంది. గతంలో కూడా కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. మరోవైపు రాజగోపాల్ రెడ్డి తన సోదరుడు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహాయం కూడా పొందలేకపోయారు, దీనివల్ల ఆయన అసంతృప్తి మరింత పెరిగినట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమైనట్లు వార్తలు రావడం, ఢిల్లీలో ఉన్నట్లు తెలియడం పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరుగుతున్నాయనే అనుమానాలను రేకెత్తిస్తోంది.ఈ రహస్య సమావేశం తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ సంక్షోభాన్ని సృష్టించే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి గతంలో బీజేపీలో చేరిన చరిత్ర ఉన్నందున, ఆయన మళ్లీ పార్టీ మారతారా అనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ఆయన తన నియోజకవర్గం మునుగోడు కోసం పోరాడుతానని, అవసరమైతే మళ్లీ రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళతానని పేర్కొన్నారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి సవాల్‌గా మారనున్నాయి. మరోవైపు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. కమిటీ చైర్మన్ మల్లు రవి, రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి, విషయాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.

## భారీ చోరీ.. కంటైనర్ నుంచి 255 ల్యాప్ టాపులు మాయం

బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద భారీ చోరీ జరిగింది. ముంబయి నుంచి చెన్నైకి ఒక కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులను తరలిస్తున్న ఓ కంటైనర్లోని 255 ల్యాప్ ట్యాప్ లను దుండగులు అపహరించారు. చిన్న కొత్తపల్లి వద్ద కంటైనర్ అలారం బ్రేక్ అయినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అప్పటికే లారీ డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. చోరీకి గురైన ల్యాప్ ట్యాపుల విలువ సుమారు రూ.1.85 కోట్లు ఉంటుందని వెల్లడించారు.

# రేవంత్ కు లోకల్ సవాల్



హైదరాబాద్, ఆగస్టు 25, తెలంగాణ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారాయి. నిజానికి ఇరవై నెలల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరెండంగా చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అయితే అవి ఏ మేరకు ప్రజల్లో సంతృప్తి నిచ్చాయన్నది ఈ ఎన్నికల్లో తేలనుంది. ఎందుకంటే గ్రామ స్థాయిలోనూ, పట్టణ, నగర స్థాయిలో జరిగే ఎన్నికలు కావడంతో పాటు పార్టీ గుర్తు ఉన్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరగనుండటంతో ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ఇరవై నెలల పరిపాలనకు రెఫరెండంగానే భావించాలి. ఎవరు అవునన్నా... కాదన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఈ ఎన్నికలు ప్రజల మూడ్ ను తెలియజేయనున్నాయి. అందులోనూ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జాము నుంచి క్యూ లైన్ లో నించుని యూరియా బస్తాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఎవరు అవునన్నా కాదన్నా యూరియా కొరత త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రభావం చూపడం ఖాయంగా కనిపిస్తుంది. మరొకవైపు పాలన విషయంలోనూ ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందన్నది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం కావడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీవైపు చూడాల్సి వస్తుంది. అందుకే రేవంత్ రెడ్డి స్వేచ్ఛగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారందరికీ అందచేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని సొంత పార్టీ నేతలే బయటపెడుతున్నారు. రైతు భరోసా వంటి పథకాలు చేపట్టినా దానిపై యూరియా వచ్చి ఇబ్బందిపెట్టినట్లయింది. ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అననుకూల మైన కాలమేనని చెప్పాలి. పల్లె ప్రాంతాల్లో ఇలా ఉంటే హైదరాబాద్ వంటి నగరాల్లో హైడ్రా కూల్చి వేతలు రేవంత్ సర్కార్ పై కొంత మంది ప్రజల్లో అసంతృప్తి ఉంది. అదే సమయంలో మూసీ అభివృద్ధి పథకం కూడా హైదరాబాద్ దాని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల ఎఫెక్ట్ ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇక బీసీ రిజర్వేషన్లను చట్టపరంగా అమలు చేయకుండా పార్టీ పరంగా చేసి ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. కానీ బీసీలు ఎంత మేరకు కాంగ్రెస్ కు అండగా నిలబడతారన్నది మాత్రం సందేహమే. ఇక అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల మధ్య వైరుధ్యాలు, గ్రూపులు కూడా ఈ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించే అవకాశముంది. అందుకే రేవంత్ రెడ్డికి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు అంత సులువు కాదన్నది వాస్తవం. మరి గెలిచి పరువు నిలబెట్టుకుంటారా? ఓడి తమ పనితీరును ఇది అని చెప్పదలచుకున్నారా? అన్నది త్వరలోనే తెలియనుంది.

42 శాతంపై ఏం చేద్దాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై మంత్రుల కమిటీ సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆదివారం ప్రజాభవన్‌లో జరిగిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరై, బీసీ రిజర్వే షన్ల అమలుపై ఎలా ముందుకెళ్లాలనే అం శంపై ప్రత్యేక కసరత్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా సలహా ఇవ్వాల్సిందిగా అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని ఫోన్‌లో అభిప్రాయం కోరారు. ఇదే అంశంపై సోమవారం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఢిల్లీలోని ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయం సైతం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. కాగా, రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం అంశాలతో ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్టు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపీరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపా మని మంత్రుల కమిటీ తెలిపింది. ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్లిందని.. ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద 5 నెలలుగా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు సెప్టెం బర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఉంది. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం, వివరణ ఇవ్వాలంటూ స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై సీఎం చర్చించనున్నారు. ఇక ఓటుచోరీపై కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఆందోళనలో సీఎం రేవంత్‌రెడ్డికి పాల్గొననున్నారు.

# నిద్రపోతున్న అధికారులు

రంగారెడ్డి, ఆగస్టు 25, మున్సిపల్ స్థలం కాపాడటంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మనకెందుకులే అన్నట్లు చూసీచూడనట్లు మౌనం పా టించడం పట్ల స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఆదిభ ట్ల మున్సిపాలిటీ పరిధిలోనీ కొంగరకలాన్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ తో పాటు కే న్స్, ఫాక్స్ కాన్ వంటి ఇంటర్నేషనల్ కంపెనీల రాకతో ఈ ప్రాంతం భూముల ధరలకు రెక్కలొచ్చాయి. కొంగరకలాన్ సమీపంలోని శ్లోక కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు గతంలో మున్సిపాలిటీకి గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని ఆక్రమించి సీసీ రోడ్డుతో పాటు అక్రమంగా ప్ర హారి గోడను నిర్మించారు. ఇదంతా 388, 389, 390 సర్వే నెంబర్లు గల భూమిలో 668.31 గజాలు, అదేవిధంగా 680.03 గ జాలు ఈ రెండు కలిపి 1348.34 గజాల స్థ లాన్ని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021డిసెంబర్‌లో గిఫ్ట్‌డీడ్ చేశారు. 2021 నవంబర్ లో 726.93 గజాల స్థలాన్ని హెచ్‌ఎండీఏ కు మార్టిగేజ్ చేసి, 20 23 జూలై 1న హెచ్‌ఎండీఏ నుంచి రిలీజ్ చేశారు. అనంతరం 2023 సెప్టెంబర్ లో గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని కూడా కలిపి తన భా ర్య పిండి అర్చన పేరున లీజ్ డీడ్ చేశారు. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన 1348.34 స్థలం వి లువ సుమారుగా రూ.15 కోట్ల పైమాటే. అయినప్పటికీ మున్సిపల్ అధికారుల చర్య లు మాత్రం శూన్యం. కోట్ల స్థలం అన్యాక్రాం తం అవుతున్నా అధికారులపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారుల పూర్తిగా విఫలమవుతున్నారు. అక్రమం ఉన్న చోట అందినకాడికి దండుకుని, ఆ తర్వాత అక్రమం అని ఫిర్యాదులొస్తే అటువైపు కన్నెత్తి కూడా చూడరని స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన స్థలం అక్రమంగా సీసీ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మించడమే కాకుండా, శ్లోక యజమాని, తన భార్య పేరిట లీజ్ డీడ్ చేసి దీనిపై బ్యాంకు లోన్ సైతం పొందారు. ఇం త జరుగుతున్న మరి మున్సిపల్ అధికారు లు ఏం చేస్తున్నట్టు అనేది స్థానిక ప్రజలు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి ముసుగులో అక్రమాలను ప్రోత్సహించి మున్సిపా లిటీనీ అక్రమాలకు అడ్డాగా మార్చవద్దని స్థానికులు కోరుతున్నారు.

# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం

అదిలాబాద్, ఆగస్టు 25, రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎన్నికలు జరగడంతో అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో స్థానిక సంస్థలైన 400 గ్రామపంచాయతీలు 156 ఎంపీటీసీ స్థానాలు 18 జడ్పిటిసి స్థానాలు., మూడు మున్సిపాలిటీలు, 96 వార్డ్ కౌన్సిల్ స్థానాలు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు వీటన్నిటికీ నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కాగా జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ పాలకవర్గ ముగిసి ఏడాది దాటిపోయింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఈ ఎన్నికలు కావడంతో అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడుగా ప్రవర్తిస్తూ అన్ని జిల్లాల్లో మెజార్టీ స్థానాలు గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. ఆయా జిల్లాలకు జిల్లా ఇన్చార్జిల నియమించి సెట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ ఇన్చార్జిలు డిసిసి అధ్యక్షులు మండల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చర్యలు చేపట్టిందిరాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బీసీ కులగలను చేపట్టి 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తూ చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా అమలు అయ్యే అవకాశం లేదు. అయితే చట్టబద్ధత కాకపోయినప్పటికీ పార్టీ పరంగా బీసీలకు 42 సీట్లు కేటాయించి ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవాలని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం బీసీలకు అత్యధిక సీట్లు వస్తాయని ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో కొనసాగించిన రిజర్వేషన్లు అమలు చేస్తారా కొత్త రిజర్వేషన్లు మారుస్తారని అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియను పక్కకు పెట్టి బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు వ్యూహం పన్నుతున్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నిర్మల్ లో బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ముధోల్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ లో అధికార పార్టీ అభ్యర్థి వేడుమ బోజ్జు పటేల్ పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే పార్టీకి ఎమ్మెల్యేలు రాతి నెత్తిన లేకపోగా గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్ మొత్తం కాంగ్రెస్ బిజెపి వైపు మొగ్గు చూపడంతో కొందరు లీడర్లు మాత్రమే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఖానాపూర్ లో ఓడిపోయిన అభ్యర్థి జాన్సన్ నాయక్ నిర్మల్ లో మాజీ జెడ్పి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, ముధోళ్ళ లోలం శ్యాంసుందర్ కిరణ్ కారే రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ మద్దతు ధరలను ఎన్నికల బరిలో దింపేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ లో ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి. నిర్మల్లో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముధోళ్ లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, ఖానాపూర్ లో సెట్టింగ్ ఎమ్మెల్యే వేడుమ బుజ్జు పటేల్ పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వారి మద్దతుదారులను గెలిపించుకునేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి తోడు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ గారి నిర్మల్ నియోజకవర్గాలపై తమ పట్టు సాధించే విధంగా రాష్ట్ర మంత్రాలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యే ఎన్నికలు 18 నెలలు గడుస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించి అందులో కొన్ని పథకాలను అమలు చేసినప్పటికీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పెన్షన్ల పెంపు పై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నది. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నిధుల కొరత కారణంగా అభివృద్ధి జరగకపోవడంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత వ్యతిరేకత ఉంది, నిర్మల్ నుంచి గెలుపొందిన బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి పై కూడా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఆ పార్టీ నాయకులు ఆయనపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండకపోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం సీనియర్ నేతలను విస్మరించడంతో మహేశ్వర్ రెడ్డి పై కేడర్ తో పాటు యువకులు కూడా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీలో పని చేస్తున్న ముఖ్య నేతలు జూనియర్ సీనియర్లుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో అసలైన కార్యకర్తలు ఎవరికి మద్దతు పలకాలో అర్థం కాక సైలెంట్ గా ఉండిపోతున్నారు. ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి. ఎమ్మెల్యే పై అంత వ్యతిరేకత లేనప్పటికీ ఒక రెండు వర్గాలు మాత్రమే ఆయన ప్రోత్సహిస్తున్నారని మిగతావారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో బిజెపి మద్దతుదారులు ఆ పార్టీని విడి అధికార కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తేనే తమ రాజకీయ ఉనికి ఉంటుందని భావిస్తున్న గ్రామీణ లీడర్లు పార్టీ ముఖ్య నేతల మద్దతు కోసం కృషి చేస్తూనే గ్రామాల్లో వారి వారి అనుచర గణాన్ని ఎన్నికలకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది. హైకోర్టు సెప్టెంబర్ 30 లోపల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు మూడు పార్టీలకు రెఫరెండగా కావడంతో తమ మద్దతు దారులను గెలిపించుకునేందుకు పార్టీ ముఖ్య నేతలందరూ కూడా శమటోడ్చి కష్టపడి పని చేయాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారుఅయితే గత ఎన్నికల్లో గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు తిరిగి మరొకసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహన్ని సూపుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ఆ పార్టీలో కష్టపడి పనిచేసిన పార్టీ ముఖ్య కార్యకర్తలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకునేందుకు ఎన్నికల దోహదపడతాయని భావిస్తూ పల్లె ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంత ఓటర్లు మాత్రం ఏ పార్టీ ముగ్గు ఊపుతారోనని అందరూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు

# జూబ్లీ ఎన్నికలు లిట్మస్ టెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 25, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గెలిచి హైదరాబాద్ నగరంలో పార్టీ ఎమ్మెల్యే ఉండేలా ప్లాన్ చేసింది. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటు కూడా రాలేదు. అయితే తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం సీటు గెలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఫోకస్ పెట్టింది. ఉప ఎన్నికల్లో గెలిచి గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతుంది. అందుకే జూబ్లీ హిల్స్ ఎన్నికలలో నేడు గాంధీ భవన్ లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ లో కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది.... జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఈ ఎన్నికలో గెలిస్తే మంత్రి పదవి దక్కుతుందన్న భావన ఎక్కువగా కలగడంతో ఎక్కువ మంది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం సినిమా ఇండ్రస్ట్రీకి చేస్తున్న ప్రయోజనాలు, గద్దర్ అవార్డులు, కార్మికులు సమ్మెను పరిష్కరించడం వల్ల తమకు అక్కడ ఓట్లు పడతాయని భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు ఖాయమని భావించి పోటీకి సిద్ధమవుతున్నారు గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పటికే బయట నియోజకవర్గాల నుంచి వచ్చి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని వచ్చిన నేతలకు టిక్కెట్ దక్కదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడంతో లోకల్స్ కే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్ హస్తిన స్థాయిలో తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు అవకాశాలు ఎక్కువ అని అంటున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఉన్నాయంటున్నారు. అయితే సర్వే చేయించిన తర్వాత అభ్యర్థిని ఖరారు చేసేందుకు అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు అక్కడ తరచూపర్యటిస్తుండటం చేయాలని సమావేశం నిర్ణయించే అవకాశముంది.

# ఎట్టకేలకు మూసి ప్రక్షాళన నిధులు

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా మూసీ నది ప్రక్షాళణకు తెలంగాణ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ క్రమంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుగాను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.1500 కోట్లలో ప్రస్తుతానికి రూ.375 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళనను ప్రతష్టాత్మకంగా తీసుకున్న సర్కార్ ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను ఇప్పటికే సంగ వరకు తొలగించింది. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. మూసీ ప్రక్షాళన కోసం రాష్ట్ర మంత్రులు, అధికారుల బృందం విదేశాలలో పర్యటించి అక్కడ నది మధ్య ఉన్న నగరాలను పరిశీలించడం తెలిసిందే. తాజాగా నిధుల విడుదలకు పరిపాలనా పరమైన నిర్ణయానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడంతో మూసీ ప్రక్షాళన మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది. మూసీ నది సుందరీకరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.4,100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఆమోదం తెలపడం తెలిసిందే. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు రాష్ట్రానికి వచ్చిన ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంక్ బృందానికి మూసీ నది ప్రక్షాళనతో పాటుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న హరిత కర్యాక్రమాలు, పర్యావరణ కార్యక్రమాల గురించి సైతం వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల్ని అర్థం చేసుకున్న ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంకు మూసీ నది ప్రక్షాళనకు నిధులు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం మూసీ ప్రాజెక్టుకు రూ.375 కోట్లు విడుదల చేసింది. ఈ మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులో భాగంగా నదికి ఇరువైపులా రోడ్లతో పాటు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం ప్లాన్ చేసింది. మూసీ నదిలో వరద నీరుతో పాటు డ్రైనేజీ నీరును వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ విధానంలో మూసీ రివర్ ఫ్రండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూపకల్పన చేశారు.

# ఎస్ఎస్విటి జూనియర్ కాలేజీలో క్షుద్రపూజలు



తణుకు ఎస్.ఎన్.వి.టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం క్షుద్ర పూజలు కలకలం రేపాయి. కళాశాల ఆవరణలో క్షుద్ర పూజలు చేసినట్లుగా ముగ్గులు వేసి నిమ్మకాయలు, ఎండు మిరపకాయలు పెట్టడంతో విద్యార్థులు, అధ్యాపకులు ఆందోళనకు గురయ్యారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఎవరైనా ఆకతాయిలు కళాశాలలో ప్రవేశించి ఇలా చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. తణుకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## శ్రీవారి సుప్రభాత సేవలో నటుడు జయం రవి

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ నటుడు జయం రవి దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# సొంత మీడియా దిశగా కవిత



హైదరాబాద్, ఆగస్టు 25, రాజకీయాలు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు వారు. సరిగ్గా ఇదే సమయానికి ఏడాది క్రితం కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల తారకరామారావు ఒక మాటగా, ఒక గొంతుకగా ఉండేవారు. కల్వకుంట్ల కవితను ఢిల్లీలో జైల్లో నుంచి బయటకు తీసుకురావడానికి కల్వకుంట్ల తారకరామారావు విశ్వ ప్రయత్నాలు చేశారు. రోజుల తరబడి హస్తినలో తిష్ట వేశారు. చివరికి కల్వకుంట్ల కవితను బయటికి తీసుకొచ్చారు. జైలు నుంచి బయటికి రాగానే కవిత తన సోదరుడికి రాఖీ కట్టారు. తమ ఇద్దరి మధ్య అనుబంధాన్ని చాటుకున్నారు. ఏమైందో తెలియదు.. ఏం జరిగిందో తెలియదు.. ఇద్దరి మధ్య విభేదాలు పెరిగిపోయాయి. అవి ఊహించని స్థాయికి చేరుకున్నాయి. వాస్తవానికి ఇటువంటి మనస్పర్ధలు గతంలో ఎన్నడు కూడా వారిద్దరి మధ్య రాలేదు. వచ్చే అవకాశాన్ని కూడా వారి తండ్రి కల్పించలేదు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య అగాధం మరింత పెరిగిపోయింది. అది పూడ్చలేని స్థాయికి చేరుకుంది.కల్వకుంట్ల కవితకు ఒకప్పుడు గులాబీ పార్టీ అనుకూల మీడియా విపరీతమైన ప్రాధాన్యమిచ్చేది. బీభత్సమైన స్పేస్ కల్పించేది. అప్పట్లో కేంద్ర దర్యాప్తు బృందం కవితను అరెస్ట్ చేసినప్పుడు గులాబీ మీడియా పతాక స్థాయి శీర్షికలతో వార్తలను ప్రచురించింది.. ప్రసారం కూడా చేసింది. అక్కడి దాకా ఎందుకు జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా కవితకు గులాబీ మీడియా విపరీతమైన స్పేస్ ఇచ్చింది. ఎప్పుడైతే తన రాజకీయ అడుగులకు కవిత అడ్డు తగులుతున్నారు అనుకున్నారో.. అప్పటినుంచి ఆమె పాత్ర నామ మాత్రమైపోయింది. ఆమెతో తండ్రి కూడా మాట్లాడటం లేదని తెలుస్తోంది. మరోవైపు గులాబీ మీడియా కూడా కవిత వార్తలకు ప్రయారిటీ ఇవ్వడం లేదు. ఇటీవల కవిత మీద ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గులాబీ పార్టీ నాయకులు స్పందించలేదు. చివరికి జాగృతి కార్యకర్తలే రంగంలోకి దిగి బీభత్సం సృష్టించారు. ఇంత జరిగినప్పటికీ గులాబీ మీడియా సింగిల్ కాలం వార్తను కూడా ఆమె కోణంలో ప్రచురించలేదు. ప్రసారం చేయలేదు.కవిత ప్రస్తుతం రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె కంటూ సొంత మీడియా ఉండాలని.. ఆమె వాదనను, ఆమె వార్తలను సమాజానికి చేరవేయాలంటే ఒక వ్యవస్థ ఉండాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.." గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బలమైన సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. మీడియా పరంగా కూడా ఆయనకు సపోర్ట్ ఉంది. ఆయన రాజకీయంగా ఎదగడానికి ఎంతో కొంత స్కోప్ ఉంది. అలాంటప్పుడు కవిత కూడా అటువంటి సోషల్ మీడియాను, మీడియాను ఏర్పరచుకోవాలి. అప్పుడే ఆమె కంటూ ప్రజల్లో మరింత గుర్తింపు లభిస్తుంది. ఇలానే ఆమె గనుక తన శైలి కొనసాగిస్తే ఇబ్బంది పడకతప్పదు. ఎందుకంటే సొంత మీడియా ఉంటేనే రాజకీయాలలో రాణించగలుగుతారు. లేకుంటే ఇబ్బంది పడక తప్పదని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత తనకంటూ సొంత మీడియాను ఏర్పాటు చేసుకునే దిశగా కవిత అడుగులు వేయాలని వారు గుర్తు చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజన నిధుల దుర్వినియోగంపై విచారణకు డిమాండ్



)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై ఆర్ డి ఓ స్థాయి అధికారితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కు వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల్లో జరుగుతున్న అవకతవకలపై 2018వ సంవత్సరం నుండి 2025 వరకు గల ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన మహాదేవపూర్ మండల వనరుల కేంద్రానికి చెందిన నిధులు ఎన్ని విడుదల అయిన వాటి గురించి వాటి వివరాలు పూర్తిస్థాయిలో ఖర్చు అయినాయా ఖర్చు చేసినట్లైతే వాటికి సంబంధించిన భౌతిక ఆధార ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అదేవిధంగా డిజిటలేషన్ లో భాగంగా వచ్చినటువంటి సాంకేతిక టివి, ఆధార్ కిట్లు, ప్రింటర్లు, ఎన్ని వచ్చాయి ఎన్ని వాడకలో ఉన్న, లేని వాటి వివరాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ వివరాలు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు సంబంధించిన 2018 నుండి 25 వరకు వచ్చినటువంటి బడ్జెట్ కి సంబంధించిన వివరాల కాపీ మరియు కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ ఎంస్ నుండి జమచేసిన పిపిఏ కాపీలు వాటి వివరాలు తెలియాలని అన్నారు. మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న, పనిచేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సిసిహెచ్ యొక్క జాబితా, వారి ఖాతాలతో సహా అలాగే ప్రభుత్వం చెల్లిస్తున్న భృతి వివరాల నకలు కాపీలు మండల వనరుల కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది యొక్క విద్యార్హలలు మరియు హోదాతో కూడిన వివరాలు మరియు ఖాళీల వివరాలు అలాగే వారి యొక్క విధి నిర్వహణకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అంతే కాకుండా వృత్యంతర శిక్షణలో భాగంగా 01-05-2025 నుండి 30-05-2025 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి వచ్చిన నిధులు మరియు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నకలు ప్రతులు ఇవ్వగలరు. ఈ విద్యా సంవత్సర ప్రారంభంలో మహాదేవపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధులు దారి మళ్లించిన విషయాలపై వార్త పత్రికలలో వచ్చిన కథనాలకు సంబంధించి పై ఉన్నతాధికారులు స్పందించి ఆదేశించారా? ఒకవేళ విచారణకు ఆదేశించినట్లైతే విచారణ అధికారిగా ఎవరిని నియమించారు. ఒకవేళ విచారణ జరిగితే అట్టి విచారణలో వెలువడిన అంశాలకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. పైన తెలిపిన వివరాలు ఆర్ టి ఐ యాక్ట్ 2005, 6(1)ప్రకారం సదరు నకలు కాపీలు ఇవ్వగలరని ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అదికారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ బానోతు నరేష్, జిల్లా సలహాదారులు గంట రాజయ్య, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మేరుగు శంకర్ భూపాలపల్లి మండల చైర్మన్ కొర్రి శ్రీనివాస్,భూపాలపల్లి టౌన్ చైర్మన్ నాంపల్లి కుమార్, మహాదేవపూర్ మండల చైర్మన్ సంకె మధూకర్, మండల అడ్వైజర్ కారెంగుల బాబురావు, మండల కౌన్సిల్ మెంబర్ గడ్డం రాజు లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# సైదాపూర్ మండలం రాయికల్ లో విషాదం...

## 8 నెలల బాలుడు ఆడుకుంటూ పోయి వ్యవసాయ బావిలో పడి మృతి

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ పసి బాలుడు వ్యవసాయ బావిలో పడి ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన చిరాల వెంకటయ్య కావ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు. 18 నెలల కుమారుడు కౌశిక్ నంద ను తీసుకొని తల్లి కావ్య ఇంటి సమీపంలోని వ్యవసాయ పొలానికి వెళ్ళింది. కౌశిక్ ను పొలం గట్టు మీది వదిలి పొలంలోకి కావ్య వెళ్ళగా బాలుడు ఆడుకుంటూ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో పడ్డాడు. తల్లి కళ్ళ ముందే బాలుడు బావిలో పడడంతో కేకలు వేసింది. స్థానికులకు సమాచారం ఇవ్వడం తో గజ ఈతగాళ్లు బాలున్ని తీసే ప్రయత్నం చేశారు. బావిలో ఫుల్లుగా నీళ్ళు ఉండడంతో పంపులు పెట్టీ నీటిని తోడేసి బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు. కళ్ళముందే బాలుడు బావిలో పడి ప్రాణాలు కోల్పోవడంతో కన్నవారితో పాటు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదం అలుముకుంది.

## యూరియా కోసం రైతుల అవస్థలు

నల్గొండ జిల్లాలో యూరియా కోసం అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. దేవరకొండ, పియే పల్లి, నర్కెట్పల్లి మండలాల్లో వేకువజామునుంచే రైతులు యూరియా కోసం క్యూ లైన్లో పడిగాపులు కాస్తున్నారు. ఒక ఆధార్ కార్డ్ పై ఒక్క బస్తా యూరియా మాత్రమే ఇస్తుండటంతో మిగతా యూరియా అంత బయట నుంచి వందల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్న రైతులు.. జిల్లా లో ఎక్కడ యూరియా నిల్వలు లేవని, అధికారులు ,మంత్రులు ఏం చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ విద్యార్థిని బలవన్మరణం అత్మహత్య



అనంతపురంలో ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసే విద్యార్థిని స్వాతి (22) ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండకు చెందిన స్వాతి అనంతపురం సాయినగర్ లోని ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తోంది. అయితే సోమవారం తెల్లవారుజామున ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపుతోంది. తోటి విద్యార్థులు స్వాతిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందింది. స్వాతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

# ఓయూలో బీఆర్ఎస్వీ నేతల ఆరెస్టు

హైదరాబాద్ సీఎం రేవంత్ ఓయూ పర్యటన నేపధ్యంలో బీఆర్ఎస్వీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉదయాన్నే కే పలువురు బీ.ఆర్.ఎస్.వి నేతలను . ముందస్తు అరెస్టులు చేసారు. ఆర్ట్స్ కళాశాల వద్ద జంగయ్యను అరెస్ట్ చేసారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్దకు చేరుకునేందుకు బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు ప్రయత్నించారు.

# గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి గోమాంగి మండల సాధన కమిటీ డిమాండ్



పాడేరు: ఆగస్టు25 అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారుమూల గ్రామాలైన, పెదబయలు మండలని కేంద్ర బిందువైన గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, మండల సాధన సమితి సహాయ కార్యదర్శి కొమ్మ బాలరాజు, మండల సాధన సమితి ఉపాధ్యక్షులు కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గోమంగిని అనుకోనున్న సుమారు 20 పంచాయతీలకు సింగల్ ఫేస్ విద్యుత్తు లైన్ ఉండడంతో మారుమూల గ్రామాలలో నిత్యం విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా గోమాంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ కొన్నిసార్లు విద్యుత్ అంతరాయంతో కలుగుతుందని గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో విద్యుత్ లేక కొన్ని సందర్భాల్లో టార్చ్ లైట్లు తో డెలివరీ చేసిన పరిస్థితులు కూడా ఎదురయిందని, కూలర్ ఫ్రీజ్ లో ఉంచవలసిన మందులు నిల్వంచటంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఒక మినీ గురుకుల పాఠశాల కూడా అక్కడ ఉందని విద్యార్థులకు డిజిటల్ బోర్డులతో పాఠాలు చెప్పవలసి ఉన్నప్పటికీ విద్యుత్ సమస్య వల్ల కొన్నిసార్లు పాఠాలు బోధించే సమయంలో కూడా ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సింగల్ ఫేస్ లైన్లో మార్చటం వలన సుమారు 20 పంచాయతీలకు త్రీఫేస్ లైను వెళుతుందని, దీనిక అధికారులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే గోమంగిలో త్రీఫేస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి గోమంగినే విద్యుత్ సబ్ స్టేషన్ చేయాలని ఒక ప్రకటనలో వారి విజ్ఞప్తి చేశారు.పెదబయలు మండలంలో కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు తెలిసిందని. అది ఎక్కడ కట్టాలనేది అధికారులు సందిగ్ధంలో ఉన్నారు. అందుకనే గోమంగిలో విద్యుత్ సబ్ సబ్ స్టేషన్ కట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని చెప్పారు

# కరీంనగర్ జిల్లా గంగాధరలో రెండో రోజు కాంగ్రెస్ జనహిత యాత్ర

కరీంనగర్ జిల్లా గంగాధరలో సోమవారం రెండో రోజు కాంగ్రెస్ జనహిత యాత్ర కొనసాగింది. గంగాధర లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో కాంగ్రెస్ శ్రమదానం చేపట్టింది. శ్రమదానం లో టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.
హాస్టల్లో శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటి ఇంకుడు గుంత కాంగ్రెస్ శ్రేణులు నిర్మించారు.
మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ఎంపీలు ఓటు చోరీతో గెలిచిన అనుమానాలు ఉన్నాయి. దమ్ముంటే ఎమ్మెల్యేలను రాజీనామా చేయాలంటున్న కేటీఆర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది ఎవరు? 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం, చివరి వరకు పోరాడుదామని అన్నారు.

# శ్రీవారి సేవలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దర్శించుకున్నారు.ఈరోజు ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.అనతంరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ..

స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, .ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే... పేహేల్గం సంఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సైనికులు వీరోచిత పోరాటంతో ఉగ్రవాదులని మట్టికరిపించి దేశ ప్రతిష్ఠని పెంచారన్నారు. వారికి శ్రీవారి అశిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

## జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

సంగారెడ్డి ఎన్హెచ్ 65పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఇస్నాపూర్ వద్ద హైవేపై ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. కంది నుంచి ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఎర్పడింది. ట్రాఫిక్ లో పలు అంబులెన్స్ లు ఇరుక్కున్నాయి. హైవేకి ఇరువైపులా ట్రాఫిక్ జామ్ లయింది. ఉద్యోగాలకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందు పడ్డారు. వాహనాలు దిగి నడుచుకుంటూ వెళ్లారు.

## ప్లైవుడ్ గోడౌన్లో భారీ అగ్నిప్రమాదం

రంగారెడ్డి మైలార్దేవ్పల్లిలో కాటేదాన్ ప్రాంతంలో ఓ ప్లైవుడ్ గోడౌన్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి.
- గణపురం మోడల్ స్కూల్, కళాశాల, బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే..
- మోడల్ స్కూల్, వసతి గృహాల్లో ఆహార పదార్థాలను పరిశీలించిన ఎమ్మెల్యే.

.- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఆలస్యంగా పెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.



**.జయశంకర్ భూపాలపల్లి. ప్రజాబలం ప్రతినిధి:**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల మరియు బీసీ బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు ఎమ్మెల్యే చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మంచినీటి కొరకు ఒక ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడగ్గా, వెంటనే సదరు గుత్తేదారుతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, వర్షానికి గ్రౌండ్లో నీరు నిలుస్తుందని, హాస్టల్లో ఫ్లోరింగ్ దెబ్బతిన్నదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో, ఎమ్మెల్యే ఈడబ్ల్యూఐడిసి ఏఈ కి ఫోన్ చేసి అవసరమైన ఎస్టిమేషన్లను రేపటికల్లా తయారుచేసి వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేలను కోరారు. అనంతరం చికెన్ ఇతర సరుకులను ఆలస్యంగా సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, అల్పాహారం, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం వరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించి, వంటలను రుచి చూశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు వడ్డించే బగారా రైస్ లో కొన్ని పదార్థాలు కలపకపోవడంతో ఎమ్మెల్యే వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు కావాలని ఎమ్మెల్యేను అడిగారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే...గణపురం మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు వైద్యాధికారిణి డాక్టర్ అనూష స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యాధికారిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, పెండింగ్ పనులకు సంబంధించి ఎస్టిమేట్స్ ను తయారు చేసుకుని రావాలని సంబంధిత శాఖ డీఈ ని ఎమ్మెల్యే ఆదేశించారు.

# పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మతిస్థిమితం కోల్పోయాడు

**బండి సంజయ్ ని దేశ్‌ముఖ్ అనే ఆరోపణను నిరూపించకపోతే, గౌడ్ పై చట్టపరమైన చర్యలు తప్పవు**

**42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీలకే ఇస్తామని ప్రకటించే ధైర్యం ఉందా?**

**బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్**



**హైదరాబాద్ ఆగష్టు 25 ప్రజాబలం ప్రతినిధి:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు బీసీ కాదని, దేశ్‌ముఖ్ అని విమర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలను బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ తీవ్రంగా ఖండించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశంలో దేశ్‌ముఖ్ అనే ఆరోపణను నిరూపించకపోతే, మహేశ్ కుమార్ గౌడ్ గారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.బండి సంజయ్ గారు, బిజెపి ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారని చేసిన ఆరోపణలను కూడా ఖండిస్తున్నాం. ఆ వ్యాఖ్యలు నిరూపించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.రిగ్గింగ్ సంస్కృతి కాంగ్రెస్ పార్టీకే చెందింది.మహేశ్ కుమార్ గౌడ్ నిజామాబాద్ వారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం గురించి ఆయనకు ఏమి తెలుసు?బండి సంజయ్ కుమార్ సారథ్యంలో బిజెపి, బీఆర్ఎస్ నిరంకుశ పాలనపై పోరాటం చేసింది. బిజెపి పోరాటాల ఫలితంగానే నిరంకుశ బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందన్నారు..బండి సంజయ్ కుమార్ కి ప్రజల్లో పారమైన ఆదరణ ఉంది. ఆయనపై విమర్శలు చేసినప్పుడు, మహేశ్ గౌడ్ గారిని చూసి ప్రజల్లో ఎలాంటి స్పందన రాలేదు.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఇతర బిజెపి నాయకులు అనేక పోరాటాలు, యాత్రలతో ప్రజల మద్దతు పొందారన్నారు.. తెలంగాణ పోరుయాత్ర ప్రజాసంగ్రామ యాత్ర, వంటి అనేక యాత్రలు చేసి ప్రజాదరణ పొందారు.మహేశ్ కుమార్ గౌడ్ గతంలోనే బండి సంజయ్ బీసీ అంటూ మాట్లాడారు. ఇప్పుడు అదే నోరు దేశ్‌ముఖ్ అంటోంది. ప్రజలు ఈ రెండు నాల్కల ధోరణిని గమనిస్తున్నారన్నారు..కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ వ్యవస్థపై నమ్మకం లేదు. %జుఎవీ%లపై నమ్మకం లేదు. చివరికి ప్రజాస్వామ్యంలో దేవుళ్లైన ఓటర్లపైనా నమ్మకం లేదు.కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది దొంగ ఓట్లతోనేనా?దేశంలో మూడోసారి మోదీ గెలవడం కాంగ్రెస్ ర్జీంచుకోలేకపోతుంది. ఈ ప్రజా తీర్పే కాంగ్రెస్‌కు గుదిబండైంది. ఇక కాంగ్రెస్‌కు బతికిబట్టగట్టే ఛాన్స్ లేదు.కరీంనగర్‌లో మరోసారి బండి సంజయ్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారు. అందుకే కాంగ్రెస్ ఓట్ చోరీ అంటూ గందరగోళం ష్టిస్తోంది.కేంద్రమంత్రి బండి సంజయ్ గారిపై, బిజెపి ఎంపీలపై మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు మతిస్థిమితం లేనివిగానే కనిపిస్తున్నాయి.42 శాతం బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని ప్రయత్నించింది కాంగ్రెస్ పార్టీ. బీసీలు కానివారికి రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదని నిలదీస్తున్నారు బండి సంజయ్. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కుట్రలను బిజెపి ఎంపీలు ప్రజలకు స్పష్టంగా వివరిస్తున్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు కేటాయించాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ... నిజంగా ప్రజల ముందుకు వచ్చి.. 42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీలకే ఇస్తామని ప్రకటించే ధైర్యం ఉందా?ఇప్పటికైనా అహంభావాన్ని విడిచిపెట్టాలి. మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతగా ప్రవర్తించాలి.

# పేద ప్రజల ఆత్మ గౌరవాలతో ఆడుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**అడివిలో జరుగుతున్న దోపిడీ,ఆదివాసీ మరణాలు మంద కృష మాదిగ, ఆర్ కృష్ణయ్య కు కనిపించడం లేదా**

**హక్కులు ఉల్లంఘనలు పూటకి ఒక పార్టీ మార్చేవారికి వర్తించవా**

**సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్**



**హైదరాబాద్ ఆగష్టు 25 ప్రజాబలం ప్రతినిధి:** పేద ప్రజల ఆత్మ గౌరవాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుకుంటున్నాయని,అడివిలో జరుగుతున్న దోపిడీ,ఆదివాసీ మరణాలు మంద కృష మాదిగ, ఆర్ కృష్ణయ్య కు కనిపించడం లేదా,లిహక్కులు ఉల్లంఘనలు పూటకి ఒక పార్టీ మార్చేవారికి వర్తించవా అని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రబాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు.దళిత,ఆదివాసీ,పీడిత ప్రజల వరంగల్ సభ కు పోలీస్ పర్మిషన్ లేదని పోలీసులు అడ్డుకొవడాన్ని ఆయన ఖండించారు. భూమి,భుక్తి,విముక్తి,పోరాటాలు, ఒక వైపు బ్రతుకు పోరాటాలు జరుగుతుంటే అదివిని ఆదివాసీలకు దూరం చేసి ఆదివాసీలను ( మావోయిస్టు) ముద్ర వేసీ మరోపక్క అడవిలోనే కేంద్ర పోలీసు సాయుధ బలగాలను ,దింపి మావోయిస్టు,ఆదివాసీ యువతను బూటకపు ఎన్కౌంటర్ లో చంపుతూ అడివి నే నమ్ము కున్న ఆదివాసీలను అడివి నుండి తరిమేసి అడివిలో ఉన్న అడివి లో ఉన్న అడివి లో ఉన్న అపారమైన ముడిసరుకు దోచుకొనేందుకే ఈ నెత్తుటి నరమేధం మోడీ,అమిత్ షా సాగిస్తున్నారని విమర్శించారు.వీరికి ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఏమి తేడా లేదు దళారీ,దోపిడి, పాలక వర్గాలకు నిత్యం పాలన,దోపిడే అవుసరం దళిత,ఆదివాసీ,హక్కుల సభను కూడా రద్దు చెయ్యడం అంటే రాజ్యాంగంలో ఉన్న మౌలిక సూత్రాలు కూడా మాకు వర్తించవాపొద్దునే లేస్తే మాదిగా,మాదిగ ఉప కులాల కోసం మాట్లాడే మంద కృష అడివిలో జరుగుతున్న దోపిడీ,ఆదివాసీ మరణాలు మీకు వర్తించవ,పూటకి ఒక పార్టీ మార్చే %=% కృష్ణయ్య కు ఇవి మానవ హక్కులు ఉల్లంఘన అని తెలియదా కేవలం జాతి,కులం అంటూ మీ ఆర్థిక లావాదేవీలు, త్వరలో ప్రజల ముందు తేలుతుంది గత కేంద్రం లో బీజేపీ అధికారంలో ఉన్న నుండి నేటి వరకు ,ఆదివాసీ, హరిజన,గిరిజన,బిసి బిడ్డలే మోడీ,అమిత్ షా,రక్త దాహానికి బలి అవుతున్నారన్నారు.ఇది మంద కృష్ణా మాదిగ,ఆర్ కృష్ణయ్య కు కనిపియ్యడం లేదా తొందర్లోనే ప్రజల ముందు మీరు జవాబు చెప్పాలని ప్రబాకర్ డిమాండ్ చేసారు.

# టేబుల్ టెన్నిస్ లో “ విహాన్ “ వీరవిహారం

## బాలుర అండర్ బి11లో విహాన్ కు స్టేట్ టైటిల్



**హైదరాబాదు/ యాదగిరిగుట్ట, ఆగష్టు 25 ప్రజాబలం ప్రతినిధి:** విహాన్ అంటే సూర్యోదయం.. పేరుకు తగ్గట్టుగానే టేబుల్ టెన్నిస్ క్రీడలో తలుక్కున మెరిశాడు విహాన్..రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ (టిటి) పోటీలు హైద్రాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరుగుతున్నాయి. బాలుర అండర్ బి11 విభాగంలో విహాన్( ఐటీ టిఐ) విజేతగా నిలిచాడు. ఫైనల్లో11బి7, 11బి5, 11బి8 స్కోర్ తో శుభం దే (ఎ వి ఎస్ సి) పై విజయం సాధించి టైటిల్ గెలుచుకున్నాడు.ముదుంబై కౌముది బిగోపిల ఏకైక కుమారుడు చి. విహాన్. ఐదవ తరగతి. పల్లవి మోడల్ పాఠశాలలో చదువుతు న్నాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా తోడైతే విద్యత్ తో పాటు క్రీడల్లో కూడా పిల్లలు అత్యంత ప్రతిభావంతులుగా రాణిస్తారు అనడానికి ఉదాహరణగా విహాన్ నిలుస్తున్నాడు. తొమ్మిదేళ్ళ ప్రాయంలో తండ్రి ప్రోత్సాహం సమృద్ధిగా లభించడంతో టేబుల్ టెన్నిస్ క్రీడలో ఆసక్తి పెంచుకున్నాడు. అంచెలంచలుగా ఎదుగుతూ ఇప్పటివరకు ఏడు రాష్ట్రాల్లో క్రీడా పోటీల్లో పాల్గొన్నాడు . తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సార్లు ఆడి ..టైమ్స్ స్టేట్ ర్యాంక్ అవార్డ్స్ తీసుకున్నాడు. అంతే కాకుండా అవకాశం వస్తే చాలు 13, 15.సం. గ్రూపులో కూడా ఆడుతున్నాడు. టేబుల్ టెన్నిస్ లో రాష్ట్ర.. జాతీయ క్రీడల్లో ఒక అత్యుత్తమ క్రీడాకారునిగా ఎదుగుతున్న క్రీడానైపుణ్యం విహాన్ లో కనిపిస్తోంది..

# మట్టి విగ్రహాలు పర్యావరణానికి మేలు

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, ఆగష్టు 24 ప్రజాబలం ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ కోసం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుని విగ్రహాలు నెలకొల్పు కోవడం.. పూజించుకోవడం మంచిదని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్తు చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో తయారుచేయబడిన మట్టి వినాయకుని విగ్రహాలను ఐలయ్యతో పాటు భువనగిరి పార్లమెంటు సభ్యుడు చా మల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అయిలయ్య మాట్లాడుతూ ఎంత పెద్ద ఎత్తున విగ్రహం ఉన్నది.. ఎలాంటి రంగులు వాడుతున్నామన్నది ముఖ్యం కాదు... భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో ఆధ్యాత్మిక చింతనతో గణేష్ చతుర్థి జరుపుకుంటున్నాం అన్నదే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడాలని కొరారు. పర్యావరణ పరిరక్షణ కోసం వంగపల్లి అంజయ్య స్వామి చేస్తున్నా కృషిని ప్రజాప్రతినిధులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పులిగిళ్ళ శివ నాగేందర్ , లెంకలపల్లి శ్రీనివాస్, చందా సాయిబాబా, బెజగం శివ కుమార్,వై మోహన్,యూ నర్సింహులు, వి .లక్ష్మయ్య తో పాటు నాయకులు శ్రీరామ్ మూర్తి గౌడ్,భరత్ గౌడ్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.వంగపల్లి అంజయ్య స్వామి గత రెండు మూడు దశాబ్దాల కాలంగా చేస్తున్న కార్యక్రమాలను ఎంపీ ప్రత్యేకంగా అభినందిచారు.

# రక్తదానం చేసిన బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఏనుగంటి గ్రామానికి చెందిన పసుల సుగుణ అనే వృద్ధురాలకు రక్తదానం చేసిన బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్. కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు హాస్పటల్లో గుండె సంబంధిత వ్యాధికి చికిత్స పొందుతున్న పసుల సుగుణకు అత్యవసరంగా రక్తం అవసరం ఉందని సమాచారాన్ని తెలుసుకున్న భోజన సేన అధ్యక్షుడు జింక శ్రీధర్ తక్షణమే స్పందించి కరీంనగర్ పట్టణంలోని చల్మెడ ఆనందరావు హాస్పిటల్ కి వచ్చి రక్తదానం చేసినందుకు సుగుణమ్మ కుటుంబ సభ్యులు రక్తదాత అయిన జింక శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ గతంలో చాలామందికి రక్తదానం చేశానని, సోమవారం రోజున పసుల సుగుణ అనే వృద్ధురాలికి రక్తం అవసరం ఉందని తెలియగానే తన వంతు బాధ్యతగా భావించి రక్తదానం చేశానన్నారు. అవసరం ఉన్నవారికి రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు – 25 (ప్రజాబలం ప్రతినిధి)**వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు చేయించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, నీటి పారుదల శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 :** ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు,ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని,షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు,జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని,విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజున ఆబ్కారీ మధ్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించాలని,వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు,సిబ్బంది, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను చెరువులు,గోదావరి నది, ఇతర నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయాలని తెలిపారు.జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని,మున్సిపల్, పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు. డి.సి.పి.మాట్లాడుతూ...గత సంవత్సరం 2 వేల 400 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయడం జరిగిందని, ఈసారి మండపాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి గొడవలు,ప్రాణ నష్టం జరగకుండా నిఘా నిర్వహిస్తామని,మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని,భారీ విగ్రహాల వద్ద సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయడమైనది



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి)**

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు ఆహ్వానించిన గణేష్ ఉత్సవ సమితి.

కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై వేములవాడ పట్టణ బిజెపి మండిపాటు.

## కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్.

## మీడియాతో బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కరీంనగర్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై వేములవాడ పట్టణ బిజెపి తీవ్రంగా స్పందించింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ మహేష్ గౌడ్ చేస్తున్న ప్రజాహిత యాత్ర, పిచ్చి యాత్రగా మారిందన్నారు. కరీంనగర్ పార్లమెంటు ప్రజలను అవమానించేలా ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బండి సంజయ్ కుమార్ దొంగ ఓట్లతో గెలిచారని ఆరోపించడం, కరీంనగర్ ప్రజలనే దొంగలుగా తిట్టినట్లు అని రాపల్లి శ్రీధర్ వ్యాఖ్యానించారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో బండి సంజయ్ పై బీసీ కులానికి చెందిన వ్యక్తి కాబట్టి పదవి నుంచి తొలగించారు అంటూ ఆరోపణలు చేసిన మహేష్ గౌడ్ ఇప్పుడు ఆయనను దేశ్ముఖు, దొరగా సంబోధించడం ఆయన స్థిరత లేని రాజకీయ వైఖరికి నిదర్శనం అన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి బండి సంజయ్ చేసిన కృషిని వివరించిన శ్రీధర్ గత ఆరు సంవత్సరాల లో పార్లమెంటు స్థాయిలో 20వేల కోట్లపై నిధులు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

కరీంనగర్– వరంగల్ నాలుగు లైన్ విస్తరణకు 2,146 కోట్ల 86 లక్షలు, ఎల్కతుర్తి – సిద్దిపేట రహదారికి 578 కోట్ల 85 లక్షలు, తీగల గుట్టపల్లి ఆర్ఓబి కి 154 కోట్ల 74 లక్షలు, కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునిక కరణకు 51 కోట్ల 80 లక్షల వంటి అభివృద్ధి పనులను వివరించారు.

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, తదితర బిజెపి నాయకుడు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ నిర్ణయించినందులకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## జై గణేష్ భక్తి సమితి గోషామహల్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం సతీష్ గౌడ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినందులకు ప్రభుత్వం కు మరియు ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి జై గణేష్ భక్తి సమితి గోషామహల్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం సతీష్ గౌడ్ కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలుపుతూ ప్రతి మండపం వారు ఆ యొక్క సౌఖర్యం ను సంబంధిత ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించి వినియోగించాలని కోరారు.

సోమవారంనాడు తేది 25ఆగష్టు న జి హెచ్ ఎమ్ సి ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ కార్యాలయం లో జై గణేష్ భక్తి సమితి, గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తరఫున ప్రతి గణేష్ మనడపం వద్ద ప్రతి రోజు డ్రైస్వీపింగ్, ప్యాచ్ వర్క్, చిన్న చిన్న మరమ్మతులు, గుంతలను పుడ్చడం, నిమజ్జనం వరకు రోడ్ కటింగ్ కు అనుమతులు ఇవొద్దు అని, కేబుల్ వైర్ ల తొలగింపు చేపట్టి మండపాలు ఏర్పాటు చేసినవారికి తగు సౌఖర్యలు కల్పించాలని బద్దం సతీష్ గౌడ్ జై గణేష్ భక్తి సమితి అధ్యక్షులు, మరియు గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ కన్వీనర్,కోరారు.ఈ కార్యక్రమంలో చేతన్ కార్యదర్శి, అశోక్, వైస్ ప్రెసిడెంట్, నరేందర్ ప్రెసిడెంట్ గంఫొంద్రి డివిజన్, రాధా క్రిష్ణ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు అని తెలిపారు



# ప్రజావాణిలో అందిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 194 ఆర్జీలు




హైదరాబాద్, ఆగస్టు 25: ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడి లు కృషి చేయాలన్నారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 81 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 42, ల్యాండ్ అక్విజిషన్ విభాగానికి 10, ఇంజనీరింగ్ విభాగానికి 7, ట్యాక్స్, శానిటేషన్, అడ్మిన్ విభాగాలకు 4 చొప్పున, హౌసింగ్ విభాగానికి 3, ఫైనాన్స్, ప్రాజెక్ట్ విభాగాలకు 2 చొప్పున, యు.బి.డి, విజిలెన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా ఒక ఫిర్యాదు అందింది.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 113 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 51, సికింద్రాబాద్ జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్, ఖైరతాబాద్ జోన్ లలో 4 చొప్పున ఫిర్యాదులు అందాయి.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు పంకజ, గీతా రాధిక వేణు గోపాల్, మంగతాయారు, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, డిప్యూటీ సిఈ లు సంపద, పనస రెడ్డి, పి, హౌసింగ్ ఈ ఈ పి.వి రవీందర్, రాజేశ్వర్ రావు, ఎలక్ట్రిసిటీ ఈ ఈ మమత, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గాన భాను తదితరులు పాల్గొన్నారు.

# బిందెశ్వరి ప్రసాద్ మండల్ ( బీపీ మండల్ ) 107వ జయంతి వేడుకలు.

### బీపీ మండల్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని గెలిపించుకుందాం.
### బీసీ రిజర్వేషన్లు సాధించుకుందాం.
### పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షుడు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారతదేశానికి రెండవ బీసీ కమిషన్ చైర్మన్ బిపి మండల్ యాదవ్ 107వ జయంతి సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన సంఘ అధ్యక్షులు పొలాస నరేందర్ ఘనంగా నివాళులు అర్పించారు.

బీసీలకు సామాజిక న్యాయము లభించుటకు, బీసీ రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా ప్రారంభం కావడానికి, రాజకీయాల్లో బీసీలను ప్రభావితం చేయడానికి, బిందెశ్వర ప్రసాద్ మండల్ ఎంతగానో శ్రమించారని పొలాస నరేందర్ కొనియాడారు.

బీహార్ లోని సహర్సాలో ఆగస్టు 25, 1918 సంవత్సరంలో యాదవ కుటుంబంలో జన్మించి, ఎమ్మెల్యేగా పలుమార్లు, ఎంపీగా, బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలను అందించారని, భారత భూభాగంలో ఏఏ వర్గాలు సామాజికంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా, ఉపాధి పరంగా, వెనుకబడి ఉన్నాయో గుర్తించి వారి అభ్యున్నతికి సిఫార్సు చేసేందుకు 1978లో ఏర్పడ్డ జనతా పార్టీ మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో బిద్దేశ్వర ప్రసాద్ మండల్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేశారని నరేందర్ గుర్తు చేశారు.

1979 జనవరి ఒకటిన నియమింప బడిన బిపి మండల్ కమిషన్ ఓబీసీ లను గుర్తించుటకు, 11 ప్రమాణాలను తీసుకొని, అందులో సామాజిక, విద్య, ఆర్థిక అనే మూడు ప్రధాన శీర్షికల కింద వర్గీకరించి దేశంలో 3743 కులాలకు చెందిన జనాభాలో 52% కలవారిని ఇతర వెనుకబడిన తరగతులుగా గుర్తించారని, జాతీయ స్థాయిలో బీసీ సంఘాల పోరాటం వల్ల నాటి ప్రధాని విపి. సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ ఆగస్టు 7,1990 న మండల కమిషన్ సిఫారసు ప్రకారం విద్య, ఉద్యోగాల్లో, ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు ప్రకటించి ఆగస్టు 13,1990 న ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఓబీసీలకు 27% రిజర్వేషన్లు 1992లో అమలులోకి వచ్చాయని, బీపీ మండల సిఫారసుతో వి.పి సింగ్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని నరేందర్ తెలిపారు.

బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆయన రాజ్యాంగపరంగా మన హక్కులను గుర్తించి, వాటిని సాధించుకోవాల్సిన బాధ్యతతో పాటుగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం పార్టీ పరంగా రిజర్వేషన్ కాకుండా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన బాధ్యత బీసీ బిడ్డలు అందరు పై ఉందని నరేంద్ర అన్నరు.

# వేములవాడ లోని హంసిని డీజి స్కూల్లో సైబర్ మోసాల పై అవగాహన కార్యక్రమం.

### వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని హంసిని డిజి స్కూల్, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూళ్లలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ వారియర్స్ విద్యార్థులకు సైబర్ మోసాలు ఎన్ని రకాలుగా జరుగుతాయో, వాటి నుండి ఎలా రక్షించుకోవాలో వివరించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరూ సైబర్ దాడుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చదువుకున్న వారే ఎక్కువగా మోసపోతున్నారు. తెలియని నెంబర్లనుండి వచ్చే కాల్ లకు వెంటనే స్పందించకుండా కొంత సమయం ఆలోచించి స్పందించాలి అని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

సైబర్ వారియర్ జి. రాజశేఖర్ 30 రకాల సైబర్ మోసాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఫోటోలు, వీడియోల సహాయంతో స్కూల్ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సైబర్ మోసాలు కేవలం పిల్లలకు మాత్రమే కాదు, చదువుకున్న పెద్దవారు బాధితులే. అందరూ ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అని చెప్పారు.

ఈ సందర్భంగా హంసిని డి జీ స్కూల్ కరెస్పాండెంట్స్ నరాల సంతోష్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, పెద్దలు అప్రమత్తంగా మెలిగి ఆర్థిక, వ్యక్తిగత నష్టాల నుండి తప్పించుకోవచ్చు. పిల్లలు మొబైల్, ఇంటర్నెట్ ను దుర్వినియోగం చేయకుండా ఉంటారు అని పేర్కొన్నారు.

అనంతరం స్కూల్స్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ సీ ఐ వీర ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి.

### విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.
### పండుగలను భక్తి భావంతో నిర్వహించు కోవాలి.
### గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్ట్ 25 :** గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కోరారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్, మున్సిపల్, పంచాయతీ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో ములుగు జిల్లా కేంద్రం తో పాటు ఏటూరు నాగారం లోని ముళ్ళకట్ట, రామన్న గూడెం, మంగపేట మండలాల్లో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్, పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. లైఫ్ జాకెట్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్, ఇర్రిగేషన్, అగ్నిమాపక, వైద్య శాఖ తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. చెరువుల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున క్రేన్ల సంఖ్యను పెంచి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మత్స శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ చే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.

నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని, పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు.

ఈ సందర్భంగా ఎస్ పి శబరిష్ మాట్లాడుతూ ఈసారి గణేష్ విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు.

వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు.

గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాజేడు ప్రభుత్వ ఐటిఐలో ఏటీసీ అడ్మిషన్లు ప్రారంభం.

### పదవ తరగతి ఉత్తీర్ణత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ప్రజాబలం ప్రతినిధి (ములుగు జిల్లా) ఆగస్ట్ 25 :** ములుగు జిల్లా వాజేడు మండలం లోని ప్రభుత్వ ఐటిఐలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఏటీసీ కోర్సులో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.

ప్రభుత్వ ఏటిసి సెంటర్లకు ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా ప్రత్యేక అధికారి ఎం. రాజేంద్రప్రసాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, వరంగల్ జోన్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఏటీసీ కోర్సులో అడ్మిషన్ల సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని విద్యార్థులకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ ఐటిఐ వాజేడు కళాశాలలో మిగిలి ఉన్న అడ్వాన్స్ కోర్సుల సీట్ల ప్రవేశాలకు ధరఖాస్తుకోరడమైనది. 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చుఅని, ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్ లను స్కాన్ చేసి ఆన్ లైన్ https://iti.telangana.gov.in లో అప్లోడ్ చేయాలని, దరఖాస్తులను సమర్పించాలన్నారు. వాజేడు ప్రభుత్వ ITI లో %ూుజ% లో 87 సీట్లు ఖాళీగా ఉన్నాయని, చివరి తేదీ.28.8.2025 అని, ఇందులో అడ్మిషన్ కు ఎలాంటి ఫీజు ఉండదని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు ఆర్డీఓ వెంకటేష్, ఏటూరు నాగారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ టి.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, వాజేడు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పి. శేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,206 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 25 (ప్రజా బలం ప్రతినిధి)**ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 206 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 77, గృహ నిర్మాణ శాఖకు 30, డీఆర్డీఓకు 26, జిల్లా విద్యాధికారి కార్యాలయం 12, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో కు 9, ఉపాధి కల్పన శాఖకు 8, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్డీసీకి 6 చొప్పున, మైనార్టీ సంక్షేమ శాఖ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 4, ఎస్పీ ఆఫీస్ కు 3, జిల్లా వ్యవసాయ అధికారి, డీసీఎస్ఓ, ఎల్డీఎం, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా రవాణా శాఖకు రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎస్సీ కార్పొరేషన్, డీవైఎస్ఓ, డిస్ట్రిక్ట్ వెటర్నరీ కార్యాలయం, ఈ డీ ఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ.




హైదరాబాద్, ఆగస్టు 25: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గణేష్ మట్టి విగ్రహాలను పూజించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం నాడు హెచ్ఎండిఏ సహకారంతో గణేష్ మట్టి విగ్రహాల ను ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఏ. రాజేష్ పంపిణీ చేయడం జరిగింది.

ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా హెచ్ఎండిఏ అందించే గణేష్ మట్టి విగ్రహాలను ఈసారి కూడా ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్ జంట నగరాల్లో హెచ్ఎండిఏ మొత్తం లక్ష వరకు గణేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుంది. ఇందులో భాగంగా జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ లో రెండు వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని జాయింట్ సెక్రటరీ చిలుకూరి హరిప్రసాద్ కోశాధికారి రాజేష్ అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పక్కనపెట్టి మట్టితో చేసిన గణేష్ ప్రతిమలను పూజించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి ఈ విద్యాసాగర్, హెచ్ఎండిఏఈ అశుతోష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స ప్రాణాలు కాబడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం




**ఖమ్మం ప్రతినిధి ఆగస్ట్ 25 (ప్రజాబలం)** ఖమ్మం ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోయశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ %థ% దయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు అయితే కడుపు నొప్పి , వాంతులు బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ ను ఐసియులో చేర్చారు అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ యాంటీ బయాటిక్స్ హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు . 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు . అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు . యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు

## ప్రజావాణి లో వచ్చిన అర్జీలను స్వతరమే పరిష్కరించాలి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 25:** గ్రీవెన్స్ లో ప్రజల నుండి స్వీకరించి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ తో కలిసి ఆమె స్వీకరించారు.

ప్రజలు నుంచి వివిధ సమస్యల తో కూడిన దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రజావాణిలో ఇందిర్మ ఇందు (హౌసింగ్), మున్సిపాలిటీ, పెంన్ష న్లు, రెవెన్యూ , మెడికల్, వ్యవసాయ శాఖ, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం (95) దరఖాస్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి దరఖాస్తుపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్ ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు, పెండింగ్లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో ఆప్‌లోడ్ చేయాలని తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

ప్రజలకు జిల్లా నలుమూల నుండి వచ్చి సమస్యలతో కూడిన ఫిర్యాదులు సమర్పిస్తున్నందున, ప్రజావాణిపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారుల పై ఉందని ఆమె తెలిపారు. అలాగే తిరస్కరణకు గురైన దరఖాస్తులపై తప్పక రి మార్కులు వ్రాయాలని స్పష్టం చేశారు.

ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందర్ పాస్ ల ఫ్లైఓవర్ ల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన మంత్రి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** అందోల్ నియోజకవర్గం లోని 161, జాతీయ రహదారి హైదరాబాద్- నాందేడ్, నేషనల్ హైవేపై, అండర్ పాస్ ల ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి ఈరోజు అనగా తేదీ 25,8,2025, నాడు, స్థల పరిశీలన చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట అండర్ పాస్ లు ఫ్లై ఓవర్లు నిర్మించాలని, పలుమార్లు నేషనల్ హైవే అథారిటీ కి విజ్ఞప్తి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ నేపథ్యంలో అండర్ పాస్ ల



ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన )ఎన్ హెచ్ ఎ ఐ )అండర్ పాస్ లు ఫ్లై ఓవర్లు, ఎక్కడెక్కడ నిర్మించాలోనిర్ణయించడానికి పరిశీలన కోసం వచ్చిన (ఎన్ హెచ్ ఎ ఐ ) మేనేజర్ (టెక్నికల్) బోడా దేవీలాల్, ఎన్ హెచ్ ఏ ఐ మేనేజర్ (ఓ %ఆ% ఎం) మహేష్ సైట్ ఇంజనీర్ కిరణ్, ఇతర ఉన్నతాధికారులు ఈరోజు అందోల్ కు వచ్చారు, యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా చూపించి, ఆయా ప్రాంతాల్లో అండర్ పాస్ లు ఫ్లై ఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారులకు వివరించిన మంత్రి




దామోదర్ రాజనర్సింహ, అందోల్ నియోజకవర్గం లోని, శివంపేట, తడ్డాన్ పల్లి చౌరస్తా వద్ద, అల్మాయిపేట్, బోడుమాట్ పల్లి యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు చూపించిన మంత్రి, ఎన్,హెచ్ ,అధికారులను కూర్చోబెట్టుకొని తానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు సూచనలు చేసిన మంత్రి, జోగిపేట్,డాకూర్,గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనాలు, నేషనల్ హైవే ఎక్కడన్నా, నేషనల్ హైవే నుంచి ఈ గ్రామాల వైపు వెళ్లడానికి ప్రస్తుతం సర్వీస్ రోడ్డుపైనే సుమారు 6, కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వస్తోంది, మధ్యలో యూటర్న్ లు కూడా లేవు దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్.హెచ్ అధికారులకు మంత్రి వివరించారు, అక్కడున్న పరిస్థితులను అధికారులకు చూపించి, డాకూర్,జోగిపేట్, నుంచి వచ్చి పోయే వాహనాలకు, నేషనల్ హైవే మీదకు ఎక్కడానికి దిగడానికి 500, మీటర్ల దూరంలోనే యాక్సెస్ ఇవ్వాలని మంత్రి సూచించారు, దీనికి ఎన్, హెచ్,అధికారులు సానుకూలంగా స్పందించారు, అలాగే అన్న సాగర్ దర్గాలో జరుగుతున్న ఊర్సె షరీఫ్ కార్యక్రమానికి హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ....

## లెదర్ పార్క్ ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలి -తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 25** :మందమర్రి పట్టణంలో ఉన్న లెదర్ పార్క్ ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మందమర్రి తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ 2009 వ సంవత్సరంలో శంకుస్థాపన చేసిన లెదర్ పార్క్ ఇప్పటివరకు కూడా పూర్తి చేయలేదన్నారు. 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేసి పదివేల మందికి జీవన ఉపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయక పోవడం వలన పార్క్ స్థలం కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. లెదర్ పార్క్ ని తొందరగా నిర్మాణం పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గల అన్ని ఏరియాలలో ఇంటి పట్టాలు మంజూరు చేశారు కానీ మందమర్రి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్యను, డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డి డి లు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ 20 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెళ్లాలని తహసిల్దార్ ని కోరారు. గతంలో మందమర్రి మండల పరిధిలోని పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేశారని కానీ అది ఇప్పటివరకు కూడా తెరుచుకోలేదని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్ధన్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ ధన్ సింగ్ సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం, దేవరనేని సంజీవరావు, డి.వి దీక్షితులు, మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శులు కర్రావుల వినయ్, కళాధర్ రెడ్డి, వెంకటేష్, ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, కున్సత్ సంతోష్ రామ్, గాదె రాములు, సత్యం మహిళా నాయకురాళ్లు, ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య లు పాల్గొన్నారు.


## మాజీ ఎండ్ పి వైస్ చైర్మన్ డాక్టర్ మర్రి ప్రవీణ రెడ్డి చిత్ర పటానికి నివాళు లు అర్పించిన డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 25 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని మ్యాదరిపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు మాజీ ఎండ్ పి వైస్ చైర్మన్ డాక్టర్ మర్రి ప్రవీణ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం రోజున వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కలిపించిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

ఆమె మాట్లాడుతూ...ప్రవీణ రెడ్డి మృతి వైద్య రంగానికి మరియు ఈ ప్రాంత ప్రజానీకానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జీ పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,మాజీ జెడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి, నాయకులు చొప్పదండి రాజేష్,లక్కాకుల సృజన్,అరేపల్లి రమేష్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ వైర్ లను తొలగించాలి


Bharatha Rashtra Samithi
Manikonda Muncipality, Gandipet Mandal, R.R. District
Plot no: J4, Road no.5 C/E, Panchavati colony, Manikonda - 500089

Dated the 25th August, 2025
To
The Municipal Commissioner,
Manikonda Municipality,
MANIKONDA – 500089.

Sir,
Sub:- Upkeep of Roads and Streets – Urgent removal of Cables cut by TGSPDCL lying everywhere – Request – Regarding.

Hope you are aware that the TGSPDCL is cutting the ISPs cables tied to electrical poles and these cables are lying everywhere causing lot of inconvenience to the pedestrians and two wheelers. In this connection it is submitted that

1. It is the primary responsibility of the Municipality for upkeep of the roads and streets tidy.
2. While laying the cables by ISPs, whether they took the permission from the Municipality. If yes, it is your responsibility to clear the cables lying on the roads/street. If not, please serve notice to the ISPs for unauthorized laying cables in the Municipality.
3. Since, this is a civic issue, either you please arrange to clear the cables lying on the roads/streets or address the TGSPDCL for **clearing the same urgently**. But as a responsible Municipality to upkeep the roads/streets, can't remain silent.
4. Please react immediately without further loss of time.

Thanking you,
Yours sincerely,

(M.SUMAN)
General Secretary (Youth Wing)

(SANGAM SRIKANTH)
President (Youth Wing)



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 ఆగస్టు 2025**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్కరకు రాని కేబుల్ వైర్ లను మునిసిపల్ అధికారుల అనుమతితో తొలగించారా లేదా తెలియ పరుస్తూ బాధ్యత లేకుండా వాటిని ఎక్కడివి అక్కడనే వేసి ఉంచడం వారికి నోటీసులు జారీచేశారా కూడా తెలియపరుస్తూ ఇట్టి వైరుల వలన ప్రతి కాలనీ లోని చిన్నా పెద్ద రోడ్డులన్నీ రహదారి బాటసారులకు, వాహన దారులకు, వ్యాపారస్తులకు మరియు వ్యాపార కుడళ్ళకు వస్తూ సామగ్రి ఖరీదు చేయటానికి వచ్చే ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నందువలన, ఇట్టి విషయమై సంబంధిత అధికారులతో వైర్ లను తొలగింప చేయాలని లేదా ప్రత్యేకించి మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ప్రజా సౌకర్యార్థం రోడ్డులపై ఉన్న కేబుల్ వైర్ లను ప్రజల హితం కోరి సంస్థ పనివారితో తొలగింప చేయాలని డిమాండ్ చేస్తూ మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, సుమన్, కందాడ ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, శ్రీధర్, భాను చందర్, సుమనళిని, తిరుపతి, హుసేన్, శ్రీనివాస్, గోపి, శ్రవణ్ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం రోజున మణికొండ మునిసిపాలిటీ కమిషనర్ అందుబాటులో లేనందు వలన అధికారీ మేనేజర్ శ్రీధర్ ను కలసి వినతి పత్రం సమర్పించడ మయినది.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం శేషపల్లి గ్రామానికి చెందిన నక్క పవన్ కుమార్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని తమను బెదిరిస్తున్నారని,ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన పుప్పాల మహేష్ తనకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాలలో బి.సి. క్యాటగిరి క్రింద ఎం.పి.సి. మొదటి సంవత్సరంలో సీట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన అర్కాం గంగారాం, అర్కాం పోశయ్య తాము గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొప్పుల సత్యనారాయణ తమ తాతల నుండి తమకు రావలసిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన ఎనగందుల మౌనిక ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వేలో తనను అర్హులుగా ఎంపిక చేశారని, కానీ అర్హుల జాబితాలో తన పేరు లేదని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణానికి చెందిన దొంగారి సాంబక్క తన భర్త చనిపోయినందున తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణం గోదావరి రోడ్ కు చెందిన మామిడి రాజశేఖర్ తాను ఇంటర్ ఒకేషనల్, ఎం. ఎల్. టి. ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్యాల లింగయ్య, భీమయ్య, కంది సమ్మిరెడ్డి లు తమ దరఖాస్తులో వారి నివాసాలకు వెళ్లే దారిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో గత 5 నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం శంకర్ పల్లి గ్రామస్తులు తమ గ్రామం నుండి సండ్రోన్ పల్లి గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మత్తులు చేపట్టి పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సంపత్ కుమార్ తమ గ్రామానికి ప్రధాన రహదారి ధ్వంసమైనందున రసూల్ పల్లి నుండి చిర్రకుంట వరకు రెండు వరసల రహదారి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాబలం)** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో శ్రీనిధి ఏర్పాటు చేయబడింది కానీ యాజమాన్యం రోడ్లు డ్రైనేజీ వీధి రేట్లు గురించి పట్టించు కోకుండా వదిలేశారు ఇట్టి విషయంపై కలెక్టర్ ను ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞాపన పత్రం సమర్పించారు దీనిపై కలెక్టర్ స్పందిస్తూ డిపిఓ కి విచారణకు ఆదేశించారు ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..

## పలు బాధిత కుటుంబాల బంధువులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాబలం)** కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల మధు సోదరుని కుమారుడు పగడాల మనోజ్ కుమార్ కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా నాయకులు జిల్లా యాదవ సంఘం నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు గారి సతీమణి పుచ్చకాయల రమణమ్మ, ఖమ్మం నగరానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాసరి నాగయ్య, ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాలకు అఖిల భారత యాదవ మహాసభ నేతలు మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ హాజరైనారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముచ్చర్ల గ్రామానికి చెందిన సిరిపురం లలితమ్మ, కూతురు వివాహం జరిగి అప్పగింతలు అయ్యే సమయంలో గుండెపోటుతో మరణించిన అబ్బాస్ పురం గ్రామానికి చెందిన బానోతు కళ్యాణి, మరియు బారుగూడెం శ్రీ సిటీ వద్ద ఈరోజు జరిగిన బొడ్డు లక్ష్మయ్యగారి దశదినకర్మ కార్యక్రమాలలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గూదే భద్రయ్య, దేగల ఉపేందర్, రామారావు, ఏపూరి లలితాదేవి వీరబాబు, మాదాల లింగయ్య సుశీల, బుచ్చయ్య నల్లపునేని వినోద రావు, ధరావత్ లాలు ధరావత్ రవి, కుమార్, తేజమరియు తదితరులు పాల్గొన్నారు.



## వయోజనులకు ఉపయోగకరంగా అక్షర వికాసం, మార్గదర్శిని

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25** :నిరక్షరాస్యులైన వయోజనులకు ఉల్లాస కార్యక్రమం వాచకాలు "అక్షర వికాసం,మార్గదర్శిని" పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలను జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా రూపొందించిన ఉల్లాస్ కార్యక్రమం వాచకాలు అయిన అక్షర వికాసం, మార్గదర్శిని పుస్తకాలు నిరక్షరాస్య వయోజనులకు ఉపయోగకరమని తెలిపారు.చదువు మధ్యలో మానివేసిన వయోజనులకు ఓపెన్ స్కూల్ ద్వారా ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ చదువుకుని అవకాశం ఉందని, అర్హత గల ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి.లు జనార్ధన్, మసుమన్ తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 :** ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని,నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించే తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని,నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యం జరిగి జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు.మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన శిబిరం




**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాబలం)** ఖమ్మం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ వింగ్ ద్వారా దాది ప్రకాష్ మని గారి యొక్క 18వ స్మృతి దివసం సందర్భంగా జాతీయ స్థాయిలో రక్తదాన శిబిరము ఖమ్మం బ్రహ్మకుమారిస్ రామాలయం వీధిలోని స్థానిక సేవా కేంద్రం లో ఏర్పాటు చేయబడింది. 22 నుండి 25 ఆగస్టు వరకు ఈ శిబిరాలు దేశమంతటా వేలాది సంఖ్యలో నిర్వహించ బడుతున్నాయి దాదాపు లక్ష యూనిట్ల రక్తం సేకరించాలని ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం. ఎంతోమంది ప్రమాదాలలో, అనారోగ్యంతో ఉన్నవారికి, క్యాన్సర్ పేషంట్స్ కోసం రక్తం అవసరం ఉంటుంది. అలాంటి వారికి మనం చేయగలిగేటువంటి సహాయం కేవలం రక్తదానం మాత్రమే. రెండు రోజులలో దేశవ్యాప్తంగా 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అలాగే ఖమ్మంలో కూడా 24, 25 తారీకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఇందులో భాగంగా ఇక్కడ తలసేమియా పిల్లలకు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం కోసం ఖమ్మంలో దాదాపు 70 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మకుమారీ సంస్థ సేవలను అభినందించారని కార్యక్రమ నిర్వహకులు రాజయోగిని బ్రహ్మకుమారి అరుణ, ఖమ్మం జిల్లా ఇన్చార్జి పేర్కొన్నారు. ఇందులో బికే. రమాదేవి, బికే గీత, బ్రహ్మకుమారి కుమారులతో పాటుగా ఎంతోమంది రక్తదాన కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొన్నారు

# అభివృద్ధి విషయంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నాయకులతో బహిరంగ చర్చకు సిద్ధమని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సవాల్ విసిరారు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 25 :** అభివృద్ధి విషయంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నాయకులతో బహిరంగ చర్చకు సిద్ధమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సవాల్ విసిరారు.సోమవారం రోజున మంచిర్యాల పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరాబాద్ కు సరి సమానంగా నిలబెడతానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని లేనటువంటి 400 మెగావాట్ల సబ్ స్టేషన్,మంచిర్యాల 220 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను,లక్షెట్టిపేటలో130 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను,నస్పూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయని అన్నారు.అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే నాపై కొందరు నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు. బతుకమ్మ కానుకగా మహిళలకు శ్రీ శక్తి భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. మంచిర్యాల పట్టణంలో శిథిలా వ్యవస్థలో ఉన్న బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హై స్కూల్ భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మిస్తామని అన్నారు.మంచిర్యాల జిల్లాకు త్వరలోనే నవోదయ హై స్కూల్ మంజూరు అవుతుందని తెలిపారు.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు..

హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ హబ్ ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వచ్చే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించి మున్సిపాలిటీ ద్వారా త్రాగునీరు,సానిటేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.నాకు గత 20 రోజు అనారోగ్యానికి గురి కావడం జరిగింది.నేను ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,మహిళా నాయకురాలకు,కార్యకర్తలకు,

అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న పెన్షన్ దారుల మహా గర్జన సన్నాక సదస్సును విజయవంతం చేయండి. చలో వేములవాడ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో భీమేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్లో సెప్టెంబర్ 1వ తారీఖు నాడు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, గీత కార్మికులు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని కావున ఈ సమావేశానికి వేములవాడ నియోజకవర్గంలో ఉన్నటువంటి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, గీత కార్మికులు అర్హులైన పెన్షన్ రానివారు తప్పక హాజరు కావాలని అన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆవు నూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ దారుల 2000 రూపాయల నుండి 4000 రూపాయలకు, వికలాంగులకు 4000 రూపాయల నుండి 6000 రూపాయలకు, కండరాలు క్షీణించిన వారికి 15 వేల రూపాయలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. లేకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న 45 లక్షల పెన్షన్ దారులు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ ( వికలాంగుల హక్కుల పోరాట సమితి), జిల్లా కన్వీనర్ శాడిమెల శోభారాణి, కో- కన్వీనర్ సిహెచ్ పురుషోత్తమరావు, బోయినపల్లి మండల కన్వీనర్ అక్కనపల్లి పరశురాములు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్పీ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ చందుర్తి మండల అధ్యక్షులు కర్రె శంకరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అందే సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో, పూర్తి శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపు కోవాలి.

వేడుకలకు అన్ని విధాలుగా సహకరించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉంది.
నిర్వాకులు, సామాన్య ప్రజలు సైతం పోలీస్ శాఖకు సహకరించాలి.
అందరం కలిసి వేడుకలను విజయవంతం చేయాలన్నదే తమ ఏకైక లక్ష్యం.
వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పూర్తి భక్తి భావంతో, శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని వేములవాడ సబ్ డివిజన్ అధికారిని శేషాద్రిని రెడ్డి డివిజన్ ప్రజలకు సూచించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రజలకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. గణేష్ మంటపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకొని, పోలీస్ అధికారుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అన్ని మంటపల వద్ద తాత్కాలికంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నిరంతరం నిఘ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసువారి డయల్ 100 కి లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరారు. పండుగ ప్రారంభం నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు ఎట్టి పరిస్థితిలో అధిక శబ్దాలను కలిగించే డిజె సౌండ్ బాక్స్ లను వినియోగించరాదని, డీజే ల వినియోగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డి జే లు వినియోగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజా నిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో వచ్చే విషయాలని ఇతరులకు షేర్ చేయడం, గ్రూపులలో వైరల్ చేయడం చట్టరీత్య నేరమని, ఇలాంటి విషయాల్లో ఇప్పటికే చాలామంది పై కేసు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. నిమజ్జనం రోజున ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యేలా మండపాల నిర్వాహకులు కృషి చేయాలని, నిర్వాహకులకు సహకరించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ఇప్పటికే దీనికి సంబంధించి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు అందించామని, ఈ క్రమంలో నిర్వాహకులతో పాటు సామాన్య ప్రజల సైతం పోలీస్ శాఖ సహకరిస్తే అందరం కలిసి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందిని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ పోలీస్ శాఖ సహకరించాలని ఆమె కోరారు.

# వేములవాడలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ పై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం కేంద్రంలో బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ రెండు లక్షల పై ఓట్ల మెజారిటీ ఇచ్చి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకున్న ఉమ్మడి కరీంనగర్ ఓటర్లను దొంగ ఓట్లు అనడాన్ని తీవ్రంగా ఖండించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అంటూ, 10% ముస్లింలను బీసీలలో కలపడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. అదేవిధంగా నిత్యం ప్రజలతో ఉంటూ కరీంనగర్ పార్లమెంట్ ప్రజల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి పనులకు నిధులను తెస్తున్నటువంటి బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని, బిజెపి ఓట్లు దొంగతనం చేయాలి అనుకుంటే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది కాదు అన్నారు. ముందు మీరు ఎన్నికల టైం లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయండి. హామీలను తప్పించుకోవడానికి మాత్రమే ఇలాంటి పిచ్చి వాక్కులు వాగుతున్నారని తక్షణమే బండి సంజయ్ కి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారని విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బిజెపి శ్రేణులను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండలం ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు ఉప్పుల గౌతం, జంగం వంశీ, చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, లక్కం తిరుపతి, మారం రాజేందర్, సాగర్ల నరేష్, సమోస్ గౌతమ్, కొత్తపల్లి గంగాధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం, మట్టి గణపతులను పూజిద్దాం.

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన గణపతులు వద్దు, మట్టి గణపతులే ముద్దు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** పర్యావరణ పరిరక్షణలో భాగంగా దాతలు భక్తితో అందించిన సహకారంతో గంగ మట్టి గణేష్ ప్రతిమలు కొనుగోలు చేసి వేములవాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారికి సోమవారం రోజు సాయంత్రం నుండి మంగళవారం రోజు సాయంత్రం వరకు వేములవాడ రాజన్న దేవాలయం వెనుక బాగానే గల బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు జాతర గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో మట్టి గణపతుల ప్రతిమల స్టాల్ ఏర్పాటు చేసి భక్తులకు గంగ మట్టితో తయారుచేసిన విగ్నేశ్వరుని ప్రతిమలు ఉచితంగా అందించనున్నట్లు, గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు అని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొండ ప్రసాద్, పసుల శ్రీధర్, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మిడ్ మానేరు నిర్వాసితుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మిడ్ మానేరు నిర్వాసితుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్వాసితులకు ఇస్తామని చెప్పిన ఐదు లక్షల 4 వేల రూపాయలు వెంటనే ప్రకటించాలని, ఇండ్ల నష్టపరిహారం రానివారికి, పట్టా ప్యాకేజీలు రాని వారికి, యువతి, యువకులకు పట్టా ప్యాకేజీ వెంటనే అందించాలని వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తా నుండి వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి బైక్ ర్యాలీగా వెళ్లి, తాసిల్దార్ కు ఇట్టి సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వానికి చేరే విధంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్, కుమ్మరి శంకర్, ఏ రెడ్డి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, మండల ఉపాధ్యక్షులు ఏరుగొక్కుల రమేష్, జింక శ్రీనివాస్, తిప్పర వేణి రాజు, బీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోర్చాల అధ్యక్షులు కోనే భాస్కర్, నాంపల్లి అరవింద్, సీనియర్ నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, చల్లా నర్సయ్య, పోచంపల్లి భాను, కార్యదర్శులు సంజీవరెడ్డి, చుక్కల మధు, బూతు అధ్యక్షులు నాగుల సురేష్, రెడ్డి వేణి రవి, బూర శేఖర్, పూర్ణచంద్ర గౌడ్, లక్ష్మారెడ్డి, ముధం శ్రీనివాస్, ముడికే రాములు, చుక్కల ప్రశాంత్, గడ్డి ప్రశాంత్, మహేష్ యాదవ్, బొల్లు తిరుపతి, మచ్చ అఖిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com